RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :317 శనివారం , మార్చి 14, 2026, పేజీలు -20 వెల :5/-

## టెన్త్ విద్యార్థులకు గవర్నర్ అభినందనలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : టెనన్త్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్, శివ ప్రతాప్ శుక్లా తన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలను ఒత్తిడిగా భావించకుండా, తమ జ్ఞానం మరియు ప్రతిభను చూపించే మంచి అవకాశంగా భావించాలని, విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండి, సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని, ఆత్మ విశ్వాసం విజయానికి ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించారు. పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గ్యాస్ సరఫరా పై భయాందోళనకు గురి కావొద్దు

### కలెక్టర్లు, ఎస్.పిలు, పోలీస్ కమిషనర్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయనఅధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరా పై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, - మిగతా2లో




## ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. - మిగతా2లో

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికాల ఉద్రిక్తతల నేపథ్యంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్న వేళ ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. రష్యా చమురు కొనుగోలుకు స్వల్పకాలికంగా అనుమతినిస్తూ అమెరికా ఉత్తర్వులు జారీ చేసింది. సముద్రంలో నిలిచిపోయిన చమురును కొనుగోలు చేసేందుకు - మిగతా2లో



## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

### శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి : అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4, 500కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడం తో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝూర్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా - మిగతా2లో



## గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలో గృహ వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్యాస్ కంపెనీలను సిఎం రామకృష్ణారావు ఆదేశించారు. రోజువారి సమీక్ష, బ్లాక్ మార్కెటింగ్ లేకుండా చర్యలు, డిస్ట్రిబ్యూటరీలు, ఏజెన్సీల దగ్గర పోలీస్ నిఘా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇంధన నిల్వలు, గ్యాస్ వినియోగదారులకు పంపిణీ, ప్రస్తుత పరిస్థితుల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు - మిగతా2లో



## వంట గ్యాస్ పై ఆందోళన... కేంద్రమంత్రికి కేటీఆర్ విజ్ఞప్తి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, ఎల్పీజీ సిలిండర్ల కొరతపై వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి లేఖ రాశారు. గృహ అవసరాల కోసం ఎల్పీజీ సిలిండర్ల కొరతను సమన్వయంతో పునరుద్ధరించాలని కోరారు. గ్యాస్ కొరత కారణంగా హోటళ్లు, హాస్టళ్లు ఎదురొంటున్న సంక్షోభ నివారణకు తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్యాస్ సరఫరాను - మిగతా2లో



## మూసీ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు

### పేదలను దెబ్బ తీస్తే మాత్రం పోరాటమే



తెలంగాణ పత్రిక ప్రతినిధి : మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తమ పార్టీ వైఖరిని స్పష్టం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము మూసీ నది శుద్ధికి లేదా అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం - మిగతా2లో

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

### డిమాండ్లతో కూడిన నోటీస్ ఇచ్చిన జెఎసి




తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధి కారులకు జేఏసీ - మిగతా2లో



## రేషన్ కార్డులు ఉన్నవారికి కేంద్రం భారీ గుడ్ న్యూస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రేషన్ కార్డులు ఉన్నవారికి కేంద్రం శుభవార్త తెలిపింది. రేషన్ కార్డు సేవలను మొబైల్ ఫోన్ నుంచే పొందేందుకు ఉమాంగ్ యాప్‌లో కొత్త ఫీచర్ తీసుకొచ్చింది. ఈ ఫీచర్ ద్వారా మీరు ఇంటి వద్ద నుంచే రేషన్ సేవలు పొందవచ్చు. దరఖాస్తు దగ్గర నుంచి అన్నీ సేవలు - మిగతా2లో

## పెరిగిన బుకింగ్‌లు.. సరఫరా పై నిబంధనలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో గ్యాస్, పెట్రోలు, డీజిల్ సరఫరాలో మార్పులు జరుగుతున్నాయి. ఇప్పటికే మార్కెట్‌లో కమర్షియల్ సిలిండర్ల కొరత పెరిగింది. ఇదే పరిస్థితి మరికొద్ది రోజులుంటే హోటళ్లు మూసివేయాల్సి - మిగతా2లో



## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

-మొదటిపేజీ తరువాయి

దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటు దారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియా డారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

## గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా

-మొదటిపేజీ తరువాయి

శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు,సివిల్ సప్లై విభాగం అధికారులతో సమీక్ష చేశారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరా, నిల్వలు, రవాణా వ్యవస్థ, భవిష్యత్ అవసరాలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో1.29కోట్ల గృహ వినియోగదారుల కనెక్షన్లు ఉన్నాయని, ప్రస్తుత డిమాండ్‌కు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆసుపత్రులు, ప్రభుత్వ హాస్టళ్లుకు డిమాండ్ మేరకుఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. గృహ వినియోగ దారులకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి ఆందోళన చేందాల్సిన అవసరం లేదని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, శాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 810 డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నాయని అన్నారు. వినియోగదారులకు సకాలంలో డెలివరీ జరిగేలా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమయానికి సరఫరా అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం పెంచాలని సూచించారు.

## వంట గ్యాస్ పై ఆందోళన... కేంద్రమంత్రికి కేటీఆర్ విజ్ఞప్తి

-మొదటిపేజీ తరువాయి

గ్యాస్ సరఫరాను పునరుద్ధరించకపోతే హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 90 శాతం హోటళ్లు, రెస్టారెంట్లు 48 గంటల్లో మూతపడే ప్రమాదం ఉందని రాష్ట్రంలోని హోటల్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. గ్యాస్ కొరత కారణంగా హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ పీజీ హాస్టళ్లలో నివసించే లక్షలాది మంది విద్యార్థులు, వరింగ్ ప్రొఫెషనల్స్‌కు భోజనానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్యాస్ కేటాయింపుల్లో పెద్ద పెద్ద సంస్థల కంటే చిన్న చిన్న వ్యాపారులు, సంస్థలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ సంక్షోభం ముగిసేవరకు వాణిజ్య సిలిండర్ల ధరలు పెరగకుండా నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. గ్యాస్ లభ్యతపై ప్రజల్లో ఉన్న అయోమయాన్ని తొలగించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఇందుకోసం జిల్లాస్థాయి పంపిణీ వివరాలతో కూడిన పబ్లిక్ డ్యాష్ బోర్డును అందుబాటులోకి తేవాలన్నారు. గృహ అవసరాల కోసం రావాల్సిన సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆ లేఖలో కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. హోటల్ రంగంపై 80 లక్షలమంది దినసరి కూలీలు ఆధారపడి బతుకుతున్నారని, వారికి ఉపాధికి గ్యారెంటీ ఇవ్వాలని అన్నారు.

## మూసీ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు

-మొదటిపేజీ తరువాయి

కాదని, కానీ అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలకు కౌంటర్‌గా మాట్లాడిన ఆయన, మూసీ నది హైదరాబాద్ నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని బీజేపీ కోరుకుంటోందని తెలిపారు. అయితే, 'గాంధీ సరోవర్' వంటి ప్రాజెక్టుల కోసం మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదని, ఇళ్లకు నష్టం కలగకుండానే నదిని శుద్ధి చేయవచ్చని ఆయన సూచించారు. గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ఉదాహరణగా తీసుకునే వారు, అక్కడ నరేంద్ర మోదీ అనుసరించిన విధానాలను గమనించాలని రాంచందర్ రావు హితవు పలికారు. అక్కడ సుమారు 4 వేల కుటుంబాలకు ముందుగా పునరావాసం కల్పించి, ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపట్టారని గుర్తుచేశారు. ప్రజల జీవితాలను దెబ్బతీయకుండా చేసేదే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గాంధీ విగ్రహాన్ని ఎంత ఎత్తులో నిర్మించినా తమకు అభ్యంతరం లేదని, కానీ పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం పోరాటం తప్పదని హెచ్చరించారు. మరోవైపు, దేశంలో ఇంధన కొరతపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన బాధ్యతారాహిత్యంగా అభివర్ణించారు. రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని, కానీ గ్యాస్, పెట్రోల్ కొరత మాత్రం ఉండదని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చిందని, ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

-మొదటిపేజీ తరువాయి

అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని జేఏసీ నేతలు తేల్చి చెప్పారు.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి.పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి.ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

# గ్యాస్ సరఫరా పై భయాందోళనకు గురి కావొద్దు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

-మొదటిపేజీ తరువాయి

ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రి÷-జడెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళుతుందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు

-మొదటిపేజీ తరువాయి

ఏప్రిల్ 11 వరకు అవకాశం కల్పించింది. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్న తరణంలో గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకు రావడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్టు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'ప్రపంచ ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని పెంపొందించడం, ధరలను అదుపులో ఉంచేందుకే ట్రంప్ ఈ నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతానికి సముద్రంలో నిలిచిపోయిన చమురు రవాణాకు మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయి' అని బెసెంట్ స్పష్టం చేశారు. రష్యాపై ఆంక్షలు అమల్లో ఉన్నప్పటి కీ అమెరికా తాత్కాలిక సడలింపులతో పుతిన్ ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని బెసెంట్ అన్నారు. రష్యాకు వచ్చే ఆదాయంలో అధిక భాగం చమురు వెలికితీసే సమయంలోనే పన్నుల రూపంలో అందుతుందని, ఇప్పుడు రవాణాలో ఉన్న చమురు అమ్మకం వల్ల వారికి అదనపు ప్రయోజనమేమీ ఉండదని ఆయన వివరించారు. ఈ నిర్ణయం వల్ల స్వల్పకాలికంగా ధరలు పెరిగినా.. దీర్ఘకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఇది ఎంతో మేలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే.. తాజా సడలింపులతో మార్చి 12 నాటికి నౌకల్లో లోడ్ అయిన రష్యా ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులను ఏప్రిల్ 11 వరకు విక్రయించుకోవచ్చు. గతంలో అమెరికా ఆంక్షలు విధించిన రష్యన్ సంస్థల నుంచి ఉత్పత్తైన చమురును కూడా ఇప్పుడు కొనుగోలు చేసుకోవచ్చు. ఇకపోతే ప్రపంచ దేశాల్లో ఇంధన సంక్షోభం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో భారత్‌కు ఇరాన్ ఉపశమనం కలిగించింది. భారతీయ ట్యాంకర్లను హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లేందుకు అనుమతించింది. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మధ్య జరిగిన చర్చల అనంతరం.. భారత జెండాలు కలిగిన నౌకలకు టెహ్రాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ పరిణామంతో అమెరికా, ఇజ్రాయెల్, ఐరోపా దేశాలకు చెందిన నౌకలు ఆంక్షలు ఎదుర్కొంటున్నప్పటికీ.. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ ట్యాంకర్లు వ్యూహాత్మకంగా హోర్ముజ్ జలసంధిని దాటినట్టు పేర్కొన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలకు సంబంధంలేని నౌకలకు మాత్రం ఆంక్షల నుంచి సడలింపునిచ్చింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన తర్వాత తొలిసారిగా భారతీయ నౌకలు జలమార్గం గుండా సురక్షితంగా ప్రయాణించడం విశేషం.

# పెరిగిన బుకింగ్‌లు.. సరఫరా పై నిబంధనలు

-మొదటిపేజీ తరువాయి

అయితే డిమాండ్‌కు సరిపడా కమర్షియల్ సిలిండర్లు లేకపోవడం, సరఫరా చేసే అవకాశాలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ ప్రభావం గృహ కనెక్షన్లపైనా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎల్పీజీ కొరత లేదని అధికారులు చెబుతున్నా.. కొరత ఉంటుందనే వార్తలు వెలువడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వినియోగదారులు భయాందోళనకు గురవుతున్నారు. సిలిండర్లు బుక్ చేసేందుకు పోటీ పడుతున్నారు. ఈక్రమంలో బుకింగ్‌ల సంఖ్య ఒక్కసారిగా పెరుగుతున్నది. గడిచిన నాలుగు రోజులుగా రోజుకు 25వేల పైచిలుకు బుకింగ్ అవుతున్నట్టు ఆయా గ్యాస్ కంపెనీలు ఏజెన్సీల ద్వారా తెలుస్తున్నది. గతంలో ఒక సిలిండర్ పూర్తయిన తర్వాత బుక్ చేసుకునేవారు. ప్రస్తుతం సిలిండర్ పూర్తి కాకముందే ముందు జాగ్రత్తగా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే డిమాండ్‌కు అనుగుణంగా గ్యాస్ సరఫరా లేక బుక్ కావడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. సరఫరా విషయంలో ఇప్పటికే కంపెనీలు, ఏజెన్సీలు పలు నిబంధనలు పెట్టాయి. ఒక సిలిండర్ కనెక్షన్ ఉన్న వారు 21 రోజుల తర్వాత బుక్ చేసుకోవాలని, అలాగే రెండు సిలిండర్లు ఉన్న వారు 30 రోజుల తర్వాత బుక్ చేసుకోవాలని సూచిస్తున్నాయి. ఆ ప్రకారం బుక్ చేసినా సీరియల్ సంఖ్యను బట్టి డెలివరీ ఉంటుందని చెబుతున్నాయి. ఈ నిబంధన ఉమ్మడి కుటుంబాలు, ఎక్కువ కుటుంబ సభ్యులున్న కుటుంబాలకు ఇబ్బందిగా మారుతున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతానికి గ్యాస్ కొరత లేదని, కానీ, నిబంధనలు మాత్రం అమలు చేయక తప్పదని ఉమ్మడి జిల్లాలోని పౌరసరఫరా అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిజానికి ఇంకా వీలైనంత ఎక్కువ విక్రయించడానికి ఇన్నాళ్లూ ఆయా కంపెనీలు బంకు యజమానులకు వివిధ రకాల స్కీంలను అమలు చేశాయి. కానీ, మూడు రోజులుగా ఆ స్కీములను ఎత్తివేశాయి. దీనికి కారణం ఆయా కంపెనీలు వీలైనంత మేరకు.. డీజీల్ విక్రయాలను తగ్గించే దిశగానే ఆలోచనలు చేస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పరిశ్రమలను డీజిల్ కొరత వెంటాడుతున్నది. వాహనాలపై కూడా ఇప్పుడిప్పుడే ప్రభావం చూపుతున్నట్టు తెలుస్తున్నది. పరిస్థితి ఇలానే ఉంటే మరో మూడు నాలుగురోజుల్లో డీజిల్ ప్రభావం ప్రారంభమయ్యే అవకాశాలు ఉంటాయని యజమానులు చెబుతున్నారు.ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదంటూ చమురు సంస్థలు ప్రకటనలు చేస్తున్నాయి. గ్యాస్ కనెక్షన్‌దారులకు స్వయంగా మెసేజ్‌లు సైతం పంపిస్తూ అప్రమత్తం చేస్తున్నాయి. అవసరానికి తగిన మొత్తంలో సిలిండర్ల సరఫరా ఉందని చెబుతున్నారు. క్షేత్ర స్థాయిలో కాసులకు కక్కుర్తి పడుతోన్న గ్యాస్ ఏజెన్సీలు భిన్నంగా ప్రవర్తిస్తున్నాయి. కొరత ఉందంటూ ప్రచారం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఎల్పీజీ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సిలిండర్ బుకింగ్ చేసేందుకు క్యాష్ మాత్రమే తీసుకుంటుండటం అనుమానాలకు తావిస్తోంది. వారం క్రితం వరకు ఎల్పీజీ సిలిండర్ ధర రూ.928.50 ఉండగా రూ.60 పెంపుదలతో రూ.988కి చేరింది. వంటింట్లో సిలిండర్ అత్యవసరం కావడంతో రూ.వేయి వెచ్చిస్తున్నప్పటికీ సిలిండర్లు ఇంటికి చేరడం లేదు.

# రేషన్ కార్డులు ఉన్నవారికి కేంద్రం భారీ గుడ్ న్యూస్..

-మొదటిపేజీ తరువాయి

సేవలు పొందొచ్చు రేషన్ కార్డు ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. రేషన్ సేవలను డిజిటలైజ్ చేసింది. ఇక నుంచి యాప్ ద్వారానే రేషన్‌కు సంబంధించి సేవలన్నీ దేశ ప్రజలు పొందవచ్చు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం దగ్గర నుంచి మీరు ఎంత రేషన్ తీసుకున్నారనే విషయం వరకు ప్రతీది ఇంటి వద్దనే చెక్ చేసుకోవచ్చు. రేషన్ కార్డు దరఖాస్తు చేసుకోవడంతో పాటు దాని స్టేటస్ తెలుసుకునేందుకు మీరు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఇక మీ రేషన్ కోటా ఎంత ఉంది..? ఇప్పటివరకు ఎంత తీసుకున్నారు? అనే విషయాలు తెలుసుకునేందుకు రేషన్ షాపు వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మొబైల్ యాప్ ద్వారానే ఇంటి వద్ద అన్నీ విషయాలు చిటికెలో తెలుసుకోవచ్చన్నమాట. ఉమాంగ్ యాప్‌లో కేంద్ర ప్రభుత్వం మేరా రేషన్ ఫీచర్ ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ ద్వారా మీరు ఇంట్లో కూర్చొని రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ప్రభుత్వం నుంచి మీకు ఎంత రేషన్ వచ్చింది..? ఇప్పటివరకు ఎంత రేషన్ తీసుకున్నారు? అనే విషయాలను ఇందులోనే తెలుసుకోవచ్చు. మీ రేషన్ కార్డుకు సంబంధించిన సమగ్ర వివరాలు అన్నీ ఈ ఫీచర్ ద్వారా ఒకేచోట యాక్సెస్ చేయవచ్చు. రేషన్ కార్డు అనేది దేశంలో నివసించే పేదలకు అతి ముఖ్యమైన డాక్యుమెంట్. ప్రతీ నెలా ఇంట్లోకి అవసరమయ్యే రేషన్ సరుకులు ప్రభుత్వం నుంచి పొందేందుకు ఇది ఉపయోగపడుతుంది. తక్కువ ధరకే దుకాణాల ద్వారా సబ్సిడీపై నిత్యావసర సరుకులు పొందవచ్చు.

## బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం స్టేషన్ ఘన్పూర్ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

**- పాల్వంచలో యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ తాండ్ర వెంకటేశ్వర్లు పిలుపు**

కొత్తగూడెం ఆర్సి, మార్చి 13(:తెలంగాణా పత్రిక )



బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్సీరామ్ జయంతి సందర్భంగా ఈ నెల 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర జోన్2 ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్‌లో నిర్వహించనున్న బహుజన యుద్ధభేరి బహిరంగ సభను విజయ వంతం చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తాండ్ర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో యుద్ధభేరి సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం రాజ్యాధికారం సాధించడమేనని తెలిపారు. దేశ బహుజనులకు రాజ్యాధికారపు దిశను చూపించిన అపార మేధావి, రాజకీయ దురంధరుడు కాన్సీరామ్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలన్నీ ఐక్యంగా ముందుకు సాగి రాజ్యాధికారాన్ని సాధించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్లపూడి ప్రవీణ్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కాలువ ప్రవీణ్, నియోజకవర్గ నాయకులు ముషీర్, మాజీ బూర్గంపాడు మండల అధ్యక్షురాలు గుగ్గిల సరోజ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జగూడెం తండా శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక





అనంతగిరి, మార్చి 13(తెలంగాణ పత్రిక):

మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామ శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా ధారావత్ రమేష్,వైస్ చైర్మన్ గా ధారావత్ లచ్చిరాం,ట్రెజరీగా గుగులోతు రవి,కార్యదర్శిగా ధారావత్ ఠాగుర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులుగా ధారావత్ శంకర్ (మేస్త్రి),భూక్యా మత్రు, ధారావత్ సుక్యా, ధారావత్ సైదులు, మండాన్ బాబు, మండాన్ బాలాజీ, భానోత్ రాజేష్, ధరావత్ సైదులు, భానోత్ సైధా,ధారావత్ బాలాజీ, ధారావత్ సూక్యా, గుగులోతు వస్రాం, ధారావత్ వెంకట్రాం, గుగులోతు హరియా, ధారావత్ వీరన్న, ధారావత్ రాజీవ్,ధారావత్ రామ,భానోత్ కీసు,ధారావత్ కృష్ణా, ధారావత్ వినోద్, భానోత్ రెడ్యా,ధారావత్ నాగేంద్ర, ధారావత్ రాంకోటి, వాంకడోతు గొబ్రీ,ధారావత్ శేఖర్, ధారావత్ రాంప్రసాద్, ధారావత్ రాము, మాళి తులసిరాం, ధారావత్ రామోజీ, భానోత్ హరియ లను ఎన్నుకున్నారు.ఈ చైర్మన్ ధారావత్ రమేష్ మాట్లాడుతూ. కోదండ రామస్వామి ఆశీస్సులతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న సీతారామచంద్రస్వామి కల్యాణం కమిటీ సభ్యుల సహకారంతో అంగరంగవైభవంగా నిర్వహిస్తామని అన్నారు.అదేవిధంగా సుమారు70 లక్షల విలువ చేసే 12 కుంటల స్థలాన్ని ఆలయం కోసం దానం చేసిన ఆలయ స్థల దాత మాజీ సర్పంచ్ భానోత్ వెంకటేశ్వర్లు లక్ష్మిభాయి దంపతులు,వారి కుటుంబ సభ్యులకు ఆయన కమిటీ తపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఒత్తిడిని అధిగమించండి విజయాన్ని మీ సొంతం చేసుకోండి

**- యుఫ్ టి వి సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..**

వీణవంక ప్రతినిధి, మార్చి 13 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రానికి చెందిన 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు మార్చి14 నుండి ఏప్రిల్ 16 వరకు మీకు బోర్డ్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరుగుతున్నాయని, యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి విద్యార్థులకు సలహాలు సూచనలు తెలియజేస్తూ...10.వ తరగతి పరీక్షల గురించి ఆందోళన చెందకండి, మీ జీవితంలో రాసే మొట్టమొదటి బోర్డ్ ఎగ్జామ్స్, కావున ఇలాంటి ఎన్నో బోర్డు పరీక్షలు వస్తాయి, మీరు హాజరవుతారు కావున ఒత్తిడిని విద్యార్థులు అధిగమించాలి. పరీక్ష హాల్లో ప్రశ్నాపత్రం ఇచ్చే ముందు కొంతమంది విపరీతమైన టెన్షన్ కు గురవుతారు దీని వల్ల ఎంతో చదివిన వారు కూడా తప్పులు చేసే అవకాశం ఉంది. పరీక్షల్లో ముఖ్యంగా ప్రశ్న పత్రం చదువుతున్నప్పుడు, ప్రశాంతంగా ఉండాలి. టెన్షన్ తో చదవకూడదు ఆ సమయంలో టెన్షన్ వస్తే, కన్ఫ్యూజన్ రావచ్చు దాని వలన పరిశీలన అవగాహన మారుతుంది. వ్యూహాత్మక ప్రణాళికను అనుసరించి పేపర్ మీద మీ యొక్క అందమైన చేతి రాత తో సంవత్సరం మొత్తం మీరు చదివిన అన్ని సబ్జెక్ట్ మీద మీరు పొందిన విజ్ఞానాన్ని మంచి ప్రజెంటేషన్ ఇవ్వండి. మంచి డయాగ్రమ్స్ ప్రశ్నకు సంబంధించిన సైడ్ హెడ్డింగ్స్ పేపర్ కి నాలుగు సైడ్ల మార్జిన్స్ గీసేలా చూసుకోండి. పేపర్ మీద కొట్టివేతలు దిద్దడం లాంటివి చేయకండి మార్కులు తగ్గే అవకాశం ఉంటుంది. మీ పరీక్ష పేపర్ కఠినంగా వచ్చినప్పుడు భయపడి ఒత్తిడికి లోనైతే విలువైన సమయాన్ని కోల్పోయే పొరపాటు చేయకండి. ప్రశ్నాపత్రం చదివాక, బాగా వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు, చక్కని హ్యాండ్ రైటింగ్ తో రాయండి. ఫస్ట్ ఇంప్రెషన్ ఐస్ ది బెస్ట్ ఇంప్రెషన్ కావున అంటే ముందు రాసిన సమాధానాలు బట్టి దిద్దేవారు మీ తెలివితేటలు అంచనా వేస్తారు. కావున మీకు మొదటగా మీకు వచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయండి. పరీక్షల్లో ముఖ్యంగా ప్రశ్న చదువుతున్నప్పుడు ప్రశాంతంగా ఉండండి. మీ లోని భయం అంతా అర్థం లేనిది ఈ భయం పోవాలంటే ఆత్మవిశ్వాసం అవసరం నేను పరీక్షలు బాగా రాయగలుగుతానుఅని



తప్పకుండా,నేను అనుకున్న ర్యాంకు నాకు వచ్చి తీరుతుంది. దానికి కావలసిన ధైర్యం నాకుంది అనే పదే పదే మీకు మీరే సెల్ఫ్ హిప్నాటిజం చేసుకోవాలి.విలువైన సమయాన్ని సమర్థవంతంగా ఎలా పరీక్ష సమయంలో ఎలా రాయడానికి ఉపయోగించుకోవాలి. తెలుసుకొని మీకు మీరే ప్రేరణ పొందండి. నేను బాగా చదువుతాను నాకు మంచి ర్యాంకు వస్తుంది నేను ఇంటిలిజెంట్ స్టూడెంట్ ని లాంటి సజెషన్స్ పదే పదే విద్యార్థులు అనుకోవాలి అలా అనుకోవడం వల్ల మీలో ఉన్న ప్రతికూల దృక్పథం నెగటివ్ ఆటిట్యూడ్ క్రమంగా తగ్గి అనుకూల దృక్పథం పాజిటివ్ ఆటిట్యూడ్ పెరుగుతుంది అది పెరిగితే మీకు అంతా విజయమే, పరీక్షల్లో మంచి ఫలితాలు పొందండి. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో పై చదువులు కోసం వెళ్లడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలు, మందుల నిల్వలు, పరిశుభ్రత పై సమీక్ష**

కొత్తగూడెం ఆర్ సి, మార్చి 13 (తెలంగాణ పత్రిక )



కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించిన కలెక్టర్ అక్కడ ఉన్న మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న గడువు తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అవుట్ పేషంట్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజూ ఆసుపత్రికి వచ్చే ఓపి రోగుల సంఖ్య పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. క్యూ లైన్లలో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, ఆర్సి ఓ డాక్టర్ చైతన్య, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేయి విరిగి చికిత్స పొందుతున్న ఎస్. కే.సత్తార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**- సింగరేణి ఉద్యోగి ఎస్.కే. రహీం పాష నుంచి రూ.2 వేల సహాయం కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ చేతుల మీదుగా అందజేత**



కొత్తగూడెం ఆర్సి, మార్చి 13 తెలంగాణ పత్రిక:

పంజాబ్ గడ్డ 18వ డివిజన్‌కు చెందిన ఎస్.కే. సత్తార్ ప్రమాదవశాత్తు చేయి విరిగి శస్త్రచికిత్స చేయించుకొని ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. సింగరేణి బిల్లింగ్ కార్యాలయంలో పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఎస్.కే. రహీం పాష తనవంతు సహాయంగా రూ.2,000ను అందించారు. ఈ సహాయాన్ని 18వ డివిజన్ కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ చేతుల మీదుగా సత్తార్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య, 18వ డివిజన్ వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు మండల రాజేశ్వర రావు, బడుగు రమేష్, మన్యం పెల్లి మోహన్, వాక్కుపల్లి రవి, భూపతి గౌరీశంకర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**- మండల విద్యాధికారి గోపీడి రమణారెడ్డి**



ముధోల్: 13మార్చ్(తెలంగాణ పత్రిక)

శనివారం నుండి జరిగే పదవ తరగతి పరీక్షలను సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి గోపిడి రమణా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో మొత్తం నాలుగు కేంద్రాలలో 716 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్ష వస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని కేంద్రంలో జెడ్పీ హెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో 176 మంది విద్యార్థులు, రబీంద్ర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 250 మంది విద్యార్థులు, ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రంలోని 171మంది విద్యార్థులు, మండలం లోని అష్ట జడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో 176 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారన్నారు. పదవ తరగతి పరీక్షలు ఈనెల 14వ తేదీతో ప్రారంభమై ఏప్రిల్ 13వ తేదీ వరకు నిర్వహించబడతాయని మండల విద్యాధికారి స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద చీఫ్ సూపరింటి ండెంట్‌లతో పాటు వైద్య సిబ్బంది, పటిష్టమైన పోలీసు భద్రత కల్పిస్తున్నట్లు వివరించారు.

## హెచ్.పీ గ్యాస్ బుకింగ్ కాక వినియోగదారులు ఇబ్బందులు

**- గ్యాస్ లేకుండా పస్తులు ఉంటున్న సామాన్య ప్రజలు**



భిక్కనూరు మార్చి 13 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల శ్రీహిత హెచ్.పీ గ్యాస్ బుకింగ్ చేయటానికి ఉన్నటువంటి ఫోన్ నెంబర్ 9666023456 సర్వర్ ప్రాబ్లంతో మండలంలోని వినియోగదారులు బుకింగ్ చేయడానికి నానా అవస్థలు పడుతున్నారు, మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి చాలామంది వినియోగ దారులు హెచ్,పి గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్నారు, బుకింగ్ కాకుండా ఇబ్బందుల తో మండల కేంద్రంలో గల హెచ్,పి గ్యాస్ ఆఫీస్ కు వినియోగదారులు అధిక సంఖ్యలో వచ్చి వేచిచూసి ఉండాల్సి వస్తుంది,ఈ సందర్భంగా వినియోగదారులు మాట్లాడుతూ ఫోన్ ద్వారా బుకింగ్ ఉన్నటువంటి ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు, శ్రీహిత హెచ్.పీ గ్యాస్ పంపిణీ దారులను వివరణ కోరగా పైనుండి సర్వర్ ప్రాబ్లంతో ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు,బుకింగ్ కోసం"ఒకటికి పదిసార్లు డయల్ చేస్తే కానీ" బుకింగ్ కావడం లేదని వారు తెలిపారు, వినియోగదారుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని బుకింగ్ పరిష్కారమయ్యే విధంగా ఉన్నతాధికారి చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## రైకోడ్ మండలంలో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు



తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్: మార్చ్ 13:-

రైకోడ్ మండలంలో మెట్ల కుంట్ల సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఎండాకాలం వస్తుందున ప్రజలకు దహని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని రైకోడ్ మండల్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విఠల్ గారి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైకోడ్ మండల్ ఎస్పై చైతన్య కుమార్ సార్ గారు, బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లూరు శంకర్ గారు ఇటికే పల్లి సర్పంచ్ రాజు గారు, రైకోడ్ మండల్ సర్పంచ్ తుకారం గారు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.. మెట్లకుంట్ల సంగమేష్ గారు మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలకు చల్లని నీరు అందించడానికి దాహాన్ని తీర్చడం కోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సంగమేశ్వర్ గారు తెలంగాణ పత్రికకు తెలపడం జరిగింది.

## నేటి నుండి పది పరీక్షలు ఆరంభం.. పది పరీక్షలకు సర్వం సిద్ధం..

- మండల విద్యాధికారిణి శోభారాణి



వీణవంక ప్రతినిధి, మార్చి 13 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో తేదీ 14 శనివారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని తెలియపరుస్తూ, మండల విద్యాధికారి ఎస్ శోభారాణి మాట్లాడుతూ.. మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంక పరీక్షా కేంద్రంలో 125 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లూరు పరీక్ష కేంద్రంలో 107 మంది విద్యార్థులు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నుకుల పరీక్ష కేంద్రం లో 84 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల నిఘాలో, పోలీస్ బందోబస్తు తో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## బాలుడి కడుపులోంచి రాగి నాణెం తొలగించిన వైద్యుడు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 13,(తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన ఆయన్ అనే నాలుగు సంవత్సరాల బాలుడు అయాన్ అనుకోకుండా రాగి నాణెము ను మింగడం జరిగింది. గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. వేంటనే ఆ బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు నవీన్ ఆడెపు ఎండోస్కోపీ ద్వార బాలుడి కడుపులో ఉన్న రాగి నాణెము ను బయటకు తీశారు. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.బాలుడి తల్లిదండ్రులు వైద్యులు నవీన్ ఆడెపు కు కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్యులు నవీన్ ఆడెపు మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఎటు వంటి ఆటవస్తువులు ఇవ్వకూడదని, వారిపట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈఓ నాగయ్య.

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 13.



పినపాక మండల వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలలో 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తు న్నామని పినపాక ఎంఈఓ కొమరం నాగయ్య తెలిపారు.
ఏజిహెచ్ఎస్ ఎల్సిరెడ్డిపల్లి పరీక్షా కేంద్రంలో 180మంది, జడ్పీహెచ్ ఎస్ పినపాక పరీక్షా కేంద్రంలో 178 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవు తున్నారన్నారు. మొత్తం 358 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడికి గురి కావద్దని పరీక్షలు రాసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని పరీక్షా కేంద్రాలకు రావాలని సూచించారు.శుక్రవారం ఈ రెండు పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశామని,పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ కొమరం నాగయ్య వెల్లడించారు.

# వ్యాపారాలలో నకిలీ ,కల్తీ మోసాలను తక్షణమే అరికట్టాలి

- వినియోగదారుల భద్రతతోనే ప్రజా సంక్షేమం సాధ్యం
- కన్స్యూమర్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1915 కు కాల్ చేయండి

కోదాడ, మార్చి 13(తెలంగాణ పత్రిక):

మార్చి 15, అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బడుగుల సైదులు సామాజిక,ఆర్థిక విశ్లేషకులు కోదాడ,ఆన్లైన్, ఆఫ్లైన్ మార్కెట్ లో జరిగే నకిలీ, కల్తీ , వ్యాపార మోసాలు పట్ల వినియోగదారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నేటి ప్రభుత్వాలు వినియోగదారులకు భద్రత, రక్షణ, అవగాహన కల్పించేందుకు దృష్టి పెట్టాలని, మార్చి 15 అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా కోదాడ పట్టణంలో సామాజిక ఆర్థిక విశ్లేషకులు బడుగుల సైదులు మాట్లాడినారు. నిత్యం ఉపయోగించే ఉప్పులు, పప్పులు, నూనెలు, వంటింటి సరుకులు, ఆహారం, పానీయాలు, గృహోపకరణాలు ఇలా అంగట్లో సరుకులు అన్నింట ఇందు గలదు అందు లేదు సందేహం వలదు ఎందెందు వెతికినా అందే కలదు నకిలీ కల్తీ వస్తు ప్రపంచ సర్వాంతర్యామి. డబ్బులు చెల్లించి వస్తు సేవలను ఉపయోగించే ప్రజలంతా వినియోగదారులే. వినియోగదారుల సంక్షేమం కోసం చేయబడిన 1986, 2019 వినియోగదారుల రక్షణ చట్టాల ప్రకారం వస్తువుల నాణ్యత ,ధర మరియు భద్రతకు సంబంధించి చట్టబద్ధమైన హక్కులు ఉన్నాయని, వాటికి సంబంధించిన విద్య, అవగాహన కల్పించాలని, ప్రభుత్వం, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు దృష్టి పెట్టాలని తెలిపినారు. వినియోగదారులు వస్తువులు నాశరకంగా ఉన్న సేవలలో లోపాలు ఉన్నప్పుడు కన్స్యూమర్స్ కోర్టులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పనిచేస్తున్నాయని, వస్తువుల కొనుగోలు బిల్లు ,వారంటీ పత్రాలతో హెల్ప్ లైన్ నెంబర్ 1404 సమాచారం అందించి న్యాయం పొందవచ్చునని తెలిపారు.మోసాలే పెట్టుబడిగా, అధిక లాభాపేక్షతో, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారుల నకిలీ కల్తీ మోసాలను అరికట్టడం ప్రభుత్వాలు అత్యవసరమైన ప్రాథమిక బాధ్యతగా పనిచేయాలి. 2026 మార్చ్ 15 అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం థీమ్ “ సురక్షిత ఉత్పత్తులు నమ్మకమైన వినియోగదారులు“ పట్ల నేటి సంక్షేమ ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి, తప్పుదోవ పట్టించే ప్రకటన కోసం తయారీదారులు మరియు ఎండర్సార్లు కు జరిమానాలు జైలు శిక్ష పడేటట్లు చూడాలి, ఈ కామర్స్ విధానాల ప్రకారం ఆన్లైన్ ఫారం లు, తమ వినియోధాలు వివరాలు, రిటర్న్ పాలసీ, గ్రీవెన్స్ ఆఫీస్ వివరాలను వెల్లడించాలి, 48 గంటల్లో ఫిర్యాదు స్వీ కరించడం ,ఒక నెలలో పరిష్కారం చేయడం జరగాలి. సైబర్ నేరాలు, క్రౌడ్ ఫండింగ్ స్కాం ,ఈ కామర్స్ లాటరీ స్కీములు, లోన్స్ స్కాం, గిఫ్ట్ కార్డు ,గొలుసుకట్టు వ్యాపారాలు, నిత్యావసర వస్తువులలో జరిగే నకిలీ, కల్తీ , వ్యాపార మోసాల వలన సామాన్య ప్రజల ఆర్థిక, ఆరోగ్యం, హార్దిక సంక్షేమ దెబ్బతింటు న్నాయి. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వాలు ఆన్లైన్ ఆఫ్లైన్ మార్కెట్లలో జరుగుతున్న వ్యాపార మోసాలను అరికట్టడంలో శ్రద్ధ, దృష్టి పెట్టాలి, వినియోగ దారుల సంరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. వినియోగదారులకు భద్రత, సమాచారం, వస్తువుల ఎంపిక, వినియోగంలో సమస్యలు వినడం, నకిలీ కల్తీ వ్యాపార మోసాలకు పరిష్కారం, వస్తువుల మార్కెట్ సంబంధించిన అవగాహన, వినియోగదారుల విద్య పాఠశాల స్థాయి నుండే సిలబస్ లో పాఠ్యాంశంగా చేర్చాలని తెలిపారు. ఈ సందర్భంగా.. వినియోగదారుల హక్కులు వాటి పట్ల అవగాహన, వ్యాపారాలలో జరిగే అవినీతి దోపిడీలకు వ్యతిరేకంగా, వాటిని అరికట్టే ఉద్దేశాలతో “ గల్లీ నుండి ఢిల్లీ వరకు“ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యాపార కల్తీ నిరోధక శాఖ, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వినియోగదారుల సంరక్షణ సంస్థలు సభలు, సమావేశాలు చర్చలు నిర్వహించాలి, “సురక్షిత ఉత్పత్తులు, నమ్మకమైన వినియోగదారులు“ ప్రజల ఆర్థిక , ఆరోగ్య , హార్దిక సంక్షేమం కోసం కృషి చేయాలని అభిప్రాయపడినారు.



# చండూరు సెంటర్లో ఆస్పిరేషనల్ టాయిలెట్ ఏర్పాటు






- మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్
- పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్ల, సబ్బుల పంపిణీ

చండూర్ తెలంగాణ పత్రిక మార్చి 13

చండూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న “ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా శుక్రవారం నాడు చండూరు పట్టణ ప్రజలకు మరియు అవసరాల నిమిత్తం ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం కొత్త అస్పిరేషనల్ టాయిలెట్ ను మెయిన్ సెంటర్ నందు నిర్మాణముకు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. తదుపరి పారిశుధ్య సిబ్బంది మరియు ఆఫీస్ సిబ్బందికి స్థానిక గెస్ట్ హౌస్ నందు హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది మరియు మున్సిపల్ ఆఫీస్ నందు పారిశుధ్య సిబ్బందికి PPE కిట్లు మరియు సబ్బులు పంపిణి కార్యక్రమములు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మరియు పాలకవర్గం అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సాయిబాబా దేవాలయం దగ్గర మరియు బస్టాండ్ దగ్గర ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తు న్నామని, అద్భుతమైనటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. వివిధ గ్రామాల నుండి వస్తున్న ప్రజల అవసరాల మేరకు చండూరు సెంటర్లో కొత్త ఆస్పిరేషన్ టాయిలెట్లను నిర్మిస్తున్నామని, అదేవిధంగా త్వరలో బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. మున్సిపాలిటీ లోని పారిశుధ్య కార్మికులందరూ ఆరోగ్యంగా ఉండాలని, వారి ఆరోగ్యం కోసమే హెల్త్ క్యాంప్ ను నిర్వహించామని తెలిపారు. ఇట్టి కార్యక్రమములలో వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, PHC డా. రాజు, కౌన్సిల్ సభ్యులు శ్రీమతి తేలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్ గార్లు, వార్డు ఆఫీసర్స్ రాములు, సాయి రామ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, ఆశ వర్కర్లు, ANM లు, పారిశుధ్య సిబ్బంది, బిల్ కల్లెక్టర్స్, వాటర్ మెన్స్, ఎలక్ట్రిషియన్స్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తెల్లాపూర్‌లో గులాబీ ప్రభంజనం ఖాయం

- రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుంది బి. నాగరాజు
- తన్నీరు హరీష్ రావుతో బీఆర్ఎస్ సీనియర్ నేత బి. నాగరాజు భేటీ

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరువు నియోజకవర్గం మార్చి 13,(తెలంగాణ పత్రిక)



తెల్లాపూర్ డివిజన్ పరిధిలో తాజా రాజకీయ పరిణామాలపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బి. నాగరాజు, బీఆర్ఎస్ అగ్రనేత తన్నీరు హరీష్ రావు, తో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయాలు, నగరంలో పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహాలపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం తెల్లాపూర్ డివిజన్ సహా శేరిలింగంపల్లి పరిధిలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యకలాపాలు, కార్యకర్తల సమన్వయం, ప్రజల్లో పార్టీపై ఉన్న ఆదరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు కొంతసేపు సరదాగా మాట్లాడుకుంటూ ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బి. నాగరాజు, మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలోనే కాకుండా హైదరాబాద్ నగరంలో కూడా గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన అన్నారు. తెల్లాపూర్ డివిజన్‌తో పాటు అన్ని డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించేందుకు కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. అలాగే తన్నీరు హరీష్ రావు, అన్న అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తానని బి. నాగరాజు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కార్యకర్తలతో కలిసి హైదరాబాద్‌లో గులాబీ ప్రభంజనం సృష్టిస్తామని ఆయన వెల్లడించారు. పార్టీ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసం, కార్యకర్తల కృషి వల్ల రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే తెల్లాపూర్ డివిజన్‌తో పాటు నగరంలోని అన్ని డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని నమోదు చేస్తుందని బి. నాగరాజు స్పష్టం చేశారు.

# ప్రజా ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా డాక్టర్ల సేవలు కొనసాగాలి

**– వీణవంక సర్పంచ్ దాసారపు సరోజన– రాజేంద్ర ప్రసాద్..**

వీణవంక ప్రతినిధి, మార్చి 13 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా శుక్రవారం వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన – రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు హాజరయ్యారు. వీణవంక పిహెచ్సి పరిధిలోని గ్రామాల ప్రజలు రకరకాల వ్యాధులకు మహిళలు, పురుషులు పరీక్షలు చేయించుకున్నారు. దాదాపుగా మెగా మెడికల్ క్యాంపులో 250 మంది రోగులు పాల్గొనగా, వైద్యులు వారిని పరీక్షించి, రక్తానమునల సేకరించి, వివిధ పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేస్తూ సలహాలు,సూచనలు తెలియజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ క్యాంపు నిర్వహణతో ప్రజా ఆరోగ్యం మెరుగు అవుతుందని, ఆర్థికంగా లేని మహిళలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తారని, ప్రభుత్వం మరింత చొరవ తీసుకొని, ఆసుపత్రులలో అధునాతమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి ఎల్లప్పుడూ భరోసా కల్పించాలని, ప్రస్తుతం ఉన్న రోజులలో మానవులు తీసుకునే ప్రతి ఆహారం రసాయనాలతో విషతుల్యంగా మారిందని, వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్న వయసులో భయంకరమైన రోగాలు విజృంభిస్తున్నాయని, హెల్త్ క్యాంపుల నిర్వహణతో మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు ప్రతి ఒక్కరు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, వయసు పైబడిన వారికి షుగర్, బిపి లు రావడంతో అచేతనమవుతున్నారని, ఆసుపత్రికి వచ్చే వృద్ధులు, వికలాంగులపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలని, ప్రజా ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా డాక్టర్లు పనిచేయాలన్నారు. ఈ ఆరోగ్య మెగా హెల్త్ క్యాంపులో వివిధ శాఖల డాక్టర్లు, వీణవంక మెడికల్ ఆఫీసర్ తేజస్విని, రజినీకాంత్, గ్రామ కార్యదర్శి యశోద, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, రోగులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ఘనంగా తొలి తెలుగు మహిళా కవయిత్రి కుమ్మర మొల్ల మాంబ 586వ జయంతి

**– మొల్ల మాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి**
**– టీఆర్‌కేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలుగు సాహిత్యంలో అపూర్వమైన స్థానం సంపాదించిన మహా తొలి తెలుగు కవయిత్రి ఆత్మకూరి కుమ్మర మొల్ల మాంబ 586వ జయంతిని కామారెడ్డి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (టీఆర్‌కేఎస్) కామారెడ్డి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్‌కేఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమార్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాకూరి మోహన్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సాధారణ కుమ్మరి కుటుంబంలో జన్మించిన మొల్ల తన ప్రతిభతో తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలందించారని తెలిపారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు భాషకు గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన మహాకవయిత్రి మొల్ల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. మొల్ల జయంతి సందర్భంగా శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను స్మరించు కుంటూ కుమ్మరి సంఘం నాయకులు మొల్ల జీవితం, సాహిత్య సేవల పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సత్తయ్య, సంతోష్ కుమార్,భూమయ్య, విట్టల్, సత్యనారాయణ, బిక్షపతి, రమేష్, సత్యం, అంజయ్య, కిషన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో 'ఫ్లయింగ్ అకాడమీ' ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే వినతి





కామారెడ్డి, మార్చి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో కూడిన 'ఫ్లయింగ్ అకాడమీ' (పైలట్ శిక్షణా కేంద్రం) ఏర్పాటు చేయాలని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా కేంద్రం ఫ్లయింగ్ అకాడమీ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలమైన ప్రాంతమని వివరించారు. రాష్ట్ర రాజధానికి అతి తక్కువ దూరంలో ఉండటంతో పాటు, జాతీయ రహదారి రైల్వే కనెక్టివిటీ మెరుగ్గా ఉన్నాయని పేర్కొన్నారు. అకాడమీ స్థాపనకు అవసరమైన ప్రభుత్వ భూమి జిల్లా కేంద్రంలోనే అందుబాటులో ఉందని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.పైలట్ శిక్షణ అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు విమానయాన రంగంలో గొప్ప ఉపాధి అవకాశాలు లభిస్తాయి.ఈ ప్రాజెక్ట్ ద్వారా కామారెడ్డి జిల్లా ఆర్థికంగా మరియు మౌలిక సదుపాయాల పరంగా మరింత అభివృద్ధి చెందుతుంది. ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కామారెడ్డి భవిష్యత్తును మార్చే ఈ ప్రాజెక్టును త్వరితగతిన మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం, ఐటిడిఎ (ములుగు) మార్చి 13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గోవింద రావు పేట మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించి, అందరూ రెగ్యులర్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు ఇతర సిబ్బంది సమయానికి సమయపాలన పాటిస్తున్నారా లేదా ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నారా లేదా అనే అంశాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. వైద్యులు ఇతర సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని ప్రజలు వేచి ఉండే పరిస్థితి రాకూడదని సూచించారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచేలా అవగాహన కల్పించాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో అత్యవసర మందుల కొరత లేకుండా చూసుకోవాలని, ఫార్మా స్టాక్ రిజిస్టర్‌ను ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని ఫార్మసిస్ట్‌ను సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నిరుపయోగమైన అయినా పరికరాలను తొలగించాలని, ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి , పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి వార్డులు, వాష్‌రూమ్‌లను నిరంతరం శుభ్రం చేయించాలని, వైద్యం కోసం వచ్చేవారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధు, ఇతర సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కౌన్సిలింగ్ తరగతులు ప్రారంభం.




గోదావరిఖని మార్చి-13(తెలంగాణ పత్రిక ప్రతినిధి )

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్055 గోదావరిఖనిలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. సుబ్బారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ సెమిస్టర్, 4వ సెమిస్టర్ మరియు 6వ సెమిస్టర్ విద్యార్థులకు మార్చి 15, 2026 నుండి ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించ బడతాయని వారు పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం గోదావరిఖని స్టడీ సెంటర్ 055ను సంప్రదించవచ్చని తెలిపారు.

## మహిళా సాదికారతే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**– సర్పంచ్ శైలజ శ్రీశైలం**



ఊర్కొండ మార్చి 13 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నర్సంపల్లి సర్పంచ్ శైలజ శ్రీశైలం అన్నారు. మహిళా సంఘం భవన నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ శైలజశ్రీశైలం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, భవనం మహిళ అభివృద్ధికి తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,వార్డు సభ్యులు చెదురుపల్లి విజయ్ కుమార్,అంజయ్య ,స్వరూప, బాలస్వామి ,లక్ష్మి, రేవతి, ఏఈ మహేందర్ , పంచాయతీ కార్యదర్శి నస్రీన్ ,పోచయ్య గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు సీతమ్మ ,బుక్ కీపర్ పరమేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ కలమ్మ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరెడ్డి వెంకటరెడ్డి కాశయ్య జైపాల్ రెడ్డి చిమ్ముల రామ్ రెడ్డి యాదయ్య వెంకటయ్య ఎ. నిరంజన్ జంగయ్య చిన్న, గ్రామ ప్రజలు గ్రామ మహిళలు మహిళా సంఘాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రపల్లిలో ఎన్ ఎస్ ఎస్ శిబిరం



చండూరు తెలంగాణ పత్రిక మార్చి 13

నల్గొండ జిల్లా చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎన్ ఎస్ ఎస్ శిబిరంలో భాగంగా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో ప్రజలకు పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్ శ్యామ్, పిఓ డాక్టర్ ఐతరాజు శ్రీనివాస్, గుండ్రపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, కళాశాల సిబ్బంది బాలసైదులు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పద్మజ, జ్యోతి, సునీత, ప్రమీల, సంధ్య, వెంకన్నతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలసదనం నుంచి ఇద్దరు బాలికలు పరార్

కామారెడ్డి , మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బాలసదనం నుంచి శుక్రవారం తెల్లవారు జామున ఇద్దరు బాలికలు పరారయ్యారు. అయితే బాలసదనం కి చెందిన ప్రహరీ గోడను ఇటీవల కూల్చివేసి నూతనంగా నిర్మిస్తుండటంతో ఆ గోడలో నుంచి బాలికలు పరారైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాలసదనం సూపరిండెంట్ సంగమేశ్వరి తెలిపారు. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా విచారణ జరుపుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మిస్సింగ్ కేసుల కలకలం సృష్టిస్తోంది. వారం రోజుల క్రితం ఆర్.బి నగర్, గోసంగి కాలనీకి చెందిన ఐదుగురు పిల్లలు మిస్సింగ్ కాగా అందులో ముగ్గురు తండ్రి చేతిలో హత్యకు గురయ్యారు. ఈ ఘటన కామారెడ్డిలో సంచలనం సృష్టించిన విషయం విధితమే. కాగా తప్పిపోయిన మరో ఇద్దరు చిన్నారుల ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. వీరి కోసం పోలీసులు ఇంకా గాలిస్తూనే ఉన్నారు. తాజాగా శుక్రవారం తెల్లవారు జామున బాలసదనం నుంచి ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం కావడం కలకలం రేపుతుంది.

# పది పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

**- ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్**

ఆత్మకూర్: మార్చి 13, (తెలంగాణ పత్రిక):



పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కట్టుదిట్టం చేసినట్లు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 150 పరీక్ష కేంద్రాల్లో (హన్మకొండ 64, వరంగల్ 47, జనగామ 39) పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పరీక్షల రోజుల్లో కేంద్రాల పరిసరాల్లో ఒకరి కంటే ఎక్కువ మంది గుమికూడరాదని, అలాగే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిషేధం అని తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల నుంచి 500 మీటర్ల పరిధిలోని జిరాక్స్ కేంద్రాలు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీసీపీ అంకిత్ కుమార్ హెచ్చరించారు. కాగా ఆత్మకూరు మండలంలో సిఐ సంతోష్ నేతృత్వంలో ఆయా పది పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ప్రమాదవశాత్తు గాయపడిన కార్యకర్తని పరామర్శించిన ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ



వేములపల్లి మార్చి13( తెలంగాణ పత్రిక):-

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి కిషోర్ గత నెల తన పంట పొలం దగ్గర వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ క్రింద పడిపోవడంతో తన ఎడమ కాలు మోకాలి దగ్గర విరిగడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నాయకులు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ తన ఇంటికి చేరుకొని కోశోర్ ను పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది. తనకు అవసరమైతే పార్టీ నుండి ఏమైనా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకుడు చిర్ర మల్లయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, టిడిపి రాష్ట్ర నాయకుడు జడ రాములు యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగవెల్లి శంకర్, వార్డు మెంబర్ మాతంగి సుధీర్, యూత్ నాయకుడు దైద జాన్సన్, పుట్టల పౌలు, పుట్టల రవి, పుట్టల శ్రీను(కల్లు), పుట్టల సతీష్, నవీన్, పగడాల చందు, రమణపల్లి సంజయ్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలను రాయాలి



ముధోల్: 13మార్చ్(తెలంగాణ పత్రిక)

పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలను రాయాలని సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అష్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సర్పంచ్ సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ మార్కులను సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరును తీసుకరావాలన్నారు. శ్రద్ధగా చదివి భయం విడిచి పరీక్షలు రాయాలన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉన్న మరుగుదొడ్ల పనులను పరిశీలించి నాణ్యతతో త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన వివరాలను అడిగి, పోషక ఆహారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పాశుధ్య తదితర పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమణారెడ్డి, పరీక్ష కేంద్రం అధికారి దివ్య, ఉపసర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అపోహలను అడ్డు పెట్టుకుని గ్యాస్ బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు






**- గందరగోళం వద్దు కావలసినంత గ్యాస్ ఉంది**
**- గ్యాస్ సరఫరాపై అపోహలు పడకండి**
**- ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు**
**- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి**
**- గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి**
**- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి**
**- కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టికరణ**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 మార్చి

అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మెదక్ కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారుల తో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు .ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్ల స్టాక్ అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ప్రజల గృహ అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందిస్తామని వివరించారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, ఎట్టి పరిస్థితుల్లో అసత్య వార్తలను నమ్మవద్దని ఆమె ప్రజలను కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా పౌరసరపాల అధికారి నిత్యానంద్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరా పై అపోహలు వద్దు





**- ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు.**
**- రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

ఏటూరునాగారం, ఐటిడిఎ (ములుగు) మార్చి 13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, గ్యాస్ సరఫరా పై అపోహలు నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గ్యాస్ సిలిండర్ల పై సోషల్ మీడియా లో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి ఏర్పడిందని, గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు,ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగుతుందని మంత్రి తెలిపారు. అమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగ దారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీలు,ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులనుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలకు అవసరమైన మేరకు స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. అలాగే జిల్లాలో రైతులకు సరిపడిన సాగునీరు అందుబాటులో ఉందని చెప్పారు. అసత్య ప్రచారాలను ఆసరాగా చేసుకుని బ్లాక్ మార్కెటింగ్ చేసిన సిలిండర్లను ఉద్దేశపూర్వకంగా బ్లాక్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, డి సి ఎస్ ఓ ఫైజల్ హుస్సేన్, ఇరిగేషన్ ఈ ఈ అప్పల నాయుడు, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

**- మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి**

చండూర్ తెలంగాణ పత్రిక మార్చి 13

చండూరు మండలం 2026 ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు 14 - 3 - 2026 నుండి 15-4 -2026 వరకు జరగబోయే పరీక్షలకు చండూరు మండలంలో మూడు సెంటర్లలో అవి జడ్.పి.హెచ్.ఎస్, చండూరు, గాంధీ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం, సన్ షైన్హైహై స్కూల్ ఇంగ్లీష్ మీడియం సెంటర్లలో, మొత్తం విద్యార్థులు 628 విద్యార్థులు హాజరు కాబోతున్నారు. అందులో అమ్మాయిలు 336 అబ్బాయిలు 292 సంఖ్య ఉన్నారు. ఇట్టి పరీక్షలకు సంబంధించి మూడు సెంటర్లలోనూ చీఫ్ సూపర్డెంట్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ముందస్తుగా అన్ని వసతులను ఏర్పాటు చేసుకొని ఈరోజు మూడు గంటల సమయంలో ఇన్విజిలెటర్ల తో సమావేశము నిర్వహించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా పరీక్షలు సజావుగా జరగాలని సూచనలు చేసి ప్రభుత్వము సూచనల మేరకు



పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలియజేయునది. ఇట్టి కార్యక్రమంలో చండూరు మండల ఎంఈఓ వి.సుధాకర్ రెడ్డి,పాల్గొని తగు సూచనలు చేయనైనది

# త్వరలో దోమకొండలో 50 పడకాల ఆసుపత్రికి శంకుస్థాపన చేయిస్తాం

**- దోమకొండ సర్పంచ్ ఐరన్ నరసయ్య**

కామారెడ్డి ,మార్చ్ 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశానుసారం శుక్రవారం కామారెడ్డి జిల్లాదోమకొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని స్థలాన్ని పరిశీలించడం జరిగిందని డిసిహెచ్ఎస్ విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 50 పడకల ఆసుపత్రి దేవునికుంటలో నిర్మాణం చేపట్టేందుకు సర్వే నిర్వహించడం జరిగిందని కానీ నిపుణుల ఆలోచన ప్రకారం దేవుని కుంటలో ఆసుపత్రి భవనం నిర్మాణానికి స్థలం అనుకూలంగా లేకపోవడంతో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోనే 50 పడకల ఆసుపత్రిని నిర్మించడానికి సర్పంచు ఐరేని నరసయ్యతో కలిసి బౌండరీస్ ను పరిశీలించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి బస్టాండుకు దగ్గరలో ఉందని, ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉండడం వల్ల రోగులకు సేవలు అందించేందుకు అనుగ ఉంటుందన్న ఆలోచనతో ప్రస్తుతం కొనసాగుతున్న ఆసుపత్రిలోనే రివేంజ్ ప్లాన్ మ్యాపు ప్రకారం హద్దులను గుర్తించడం జరిగిందన్నారు. అలాగే గత మూడు రోజుల క్రితం ఆసుపత్రి ఆవరణలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని వాటర్ పైపులు కాలిపోయాయని వాటిని తిరిగి బోర్ నుండి వాటర్ ను సప్లై చేసేందుకు పైపులను ఏర్పాటు చేస్తామన్నారు. దోమకొండ మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి శంకుస్థాపనకు త్వరలోనే ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా పనులను ప్రారంభిస్తామని డిసిహెచ్ఎస్ విజయభాస్కర్ వెల్లడించారు. దోమకొండ ప్రభుత్వ ఆసుపత్రిని డిసిహెచ్ఎస్ తనిఖీ చేశారు. అనంతరం దోమకొండ వైద్యాధికారి వెంకటేశ్వర్లతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు ఇంచార్జ్ మంత్రి సీతక్క, ఆరోగ్య



శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా శంకుస్థాపనను చేసి 50 పడగల ఆసుపత్రి భవనాన్ని నిర్మాణం పూర్తి చేయిస్తామన్నారు. భవన నిర్మాణానికి రూ. 20 కోట్లు మంజూరయ్యాయని, అట్టి పనులకు టెండర్లు కూడా పూర్తి అయినట్లు డిసిహెచ్ఎస్ తెలిపారు. అనంతరం దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య మాట్లాడుతూ దోమకొండకు ట్రామా సెంటర్ ను మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ట్రామా సెంటర్ మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ట్రామా సెంటర్ దోమకొండ లో ఏర్పడితే అత్యవసర సేవలకు అందుబాటులో ఉంటుందని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి యుద్ధం ఆపేందుకు ఎందుకు ప్రయత్నించడం లేదు..

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 13

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అమెరికా సామ్రాజ్య వాదం తో ఇజ్రాయిల్ తొ కలిసి అమెరికా ఇరాన్ పై యుద్ధం చేస్తుండడంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం పై పడుతోంది.అమెరికా శాంతి కాముక దేశంగా అభివర్ణించుకుంటూ మరో దేశం పై దాడి చేయడం సరికాదు. ఆపరేషన్ సింధూర తో భారత్ పూర్తిగా పాకిస్తాన్ పై పట్టు సాధించే సమయంలో పాకిస్తాన్ కు అండగా అమెరికా ఇండియా పై ఒత్తిడి చేసి,నిలిపి వేసేలా చేసింది.

ఐక్యరాజ్య సమితి యుద్ధం నిలిపివేసేందుకు ప్రయత్నం ఎందుకు చేయడం లేదో..?

గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎయిర్ బేస్ ల పై ఇరాన్ దాడి చేయడంతో ఆ ప్రభావం భారతీయుల పై కూడా పడుతోంది.క్రూడాయిల్ ధర పెరగడంతో వాణిజ్య అవసరాలకు వినియోగించే కుకింగ్ గ్యాస్ ప్రభావం పాఠశాలల వసతి గృహాల పై పడుతోంది.సామాన్యుడి పై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోంది.భారత ప్రభుత్వం కొరత రాకుండా, అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్న రానున్న రోజుల్లో ధరలు పెరిగే అవకాశం ఉంది.యుద్ధం అనంతరం ఊహించిన దానికన్న ఎన్నోరెట్లు యుద్ధ ప్రభావం ఉంటుంది.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొనీ అవకాశం ఉంది.ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన తెలంగాణ వాసులు గల్ఫ్ దేశాల్లో లక్షల్లో ఉన్నారు.వారి క్షేమం ఇక్కడ కుటుంబ సభ్యులు ఆందోళన చెందు తున్నారు. యుద్ధ నివారణకు భారత్ తన వంతు కృషి చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన వంట గ్యాస్ ధర వినియోగదారుల పై పడకుండా చూడాలి.తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలకు అండగా నిలిచేందుకు సిలిండర్ 500 లకే అందజేస్తున్న తరుణంలో సీ ఏం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, వినియోగదారులకు



అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.2005 లో సిలిండర్ ధర 50 పెరిగినప్పుడు పెంపు భారం వినియోగదారుల పై పడకుండ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రూ.50 భరించింది.500 లకే సిలిండర్ పథకంలో భాగంగా పెరిగిన వంట గ్యాస్ ధర వినియోగదారుల పై పడకుండ అందజేయాల్సి బాధ్యత ప్రభుత్వం పై ఉంది.కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కింద కొంత రాయితీ కల్పిస్తోంది.గ్యాస్ ధర పెంపు భారం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని సీఎం కు విజ్ఞప్తి చేశారు.ప్రపంచంలోని ముస్లింలకు పవిత్ర మాసం అయిన రంజాన్ లో యుద్ధం నిలిచిపోయేలా శాంతిని కోరుకునే దేశం గా కేంద్ర ప్రభుత్వం యుద్ధం ఆపేందుకు పార్లమెంట్ లో తీర్మానం చేసి, యుద్ధం ఆపేందుకు ప్రయత్నం చేయాలి.

# దమ్మపేటలో రంజాన్ తోఫా పంపిణీ

**- దమ్మపేట షాదీఖానా పునర్నిర్మాణం చేపడతాం ఎమ్మెల్యే జారె**

తెలంగాణ పత్రిక/దమ్మపేట (మార్చి 13)

దమ్మపేట మండల కేంద్రంలో తాశీల్దార్ కార్యాలయం నందు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైనది అని, ఉపవాసాలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు పరస్పర సహకారం, సోదరభావం పెంపొందుతాయన్నారు. పేద, మధ్య తరగతి ముస్లిం కుటుంబాలు ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రంజాన్ తోఫాను అందజేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాస రావు, ఉప సర్పంచ్ చింతలపాటి మురళి, తాసిల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, చిన్నశెట్టి యుగంధర్, పర్వతనేని ప్రసాద్, అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి చిట్టిబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా



రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, దాసరోజు సరిత, రామబ్రహ్మం, శంకరివర అయ్యప్ప, వనమాల శ్రీనివాసరావు, సూరిబాబు, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ షబ్బీర్ అహ్మద్,దస్తగిరి, గౌస్, గోరె, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం సహకరించక వ్యక్తి ఆత్మహత్య

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 13



కథలాపూర్ మండలంలోని తేది 13 న చింతకుంట గ్రామానికి చెందిన సైదు నర్సయ్య , వయస్సు: 56 , అనువ్యక్తి గత కొన్నిరోజులుగా ఆరోగ్యం సరిగా లేక అట్టి భాధ భరించలేక చింత కుంట శివారు లోని అలిసే గుట్ట మీద చెట్టు కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తన కొడుకు అయినా స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపినారు.

## శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**- ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు..**



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 13:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం నాడు నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. కలెక్టర్ గా శివాని. డీఈవో సునయన . ఎంఈఓ హర్షిత్ రెడ్డి. ప్రధానోపాధ్యాయులుగా శ్రీనాథ్.. ఉపాధ్యాయులుగా యశస్వి. నిహారిక. రేహమాన్. వర్షిని పాటిల్. ఆదర్శ. సుమయ. కీర్తన. దీక్షిత భవ్య శ్రీ. దీక్షిత . సోఫియాన్. మనోజ్. దీపక్ గౌడ్. వేణు సాగర్ తోపాటు 57 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. దీనితో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. బోధనలో ప్రతిభా కనబరిచిన వారికి ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు కావాలంటే డబ్బులు వసూల్

ఆత్మకూర్ మార్చి 13, (తెలంగాణ పత్రిక):



ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధి దారుల స్థానిక నాయకులు అధికారుల కు కుమ్మక్కై లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని తిరుమలగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కుమార్ స్వామి ఆరోపించారు. శుక్రవారం ఆయన ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూర్ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో స్థానిక సర్పంచ్ భర్త ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం 20,000 నుండి 30 వేల వరకు వసూలు చేసినట్లు ఆరోపించారు. బిల్లులో ఏఈ,అందరికీ వాటాలు ఉన్నట్లు సమాచారం ఉందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బిల్లు బిల్లుకు వసూళ్లకు పాల్పడుతు న్నారని వివరించారు.లబ్ధిదారులను వివరణ అడగా అవును మొత్తం ఇందిరమ్మ ఇల్లు పేరు మీద 20000 రూపాయలు వసూలు చేస్తున్నారని ఇదేనా ప్రజా పాలనా అని విమర్శించారు .దీనిపైన జిల్లా ఉన్నత అధికారులు స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని తెలిపారు.డబ్బులు వసూలు చేసిన నాయకులను, అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు హౌస్ అరెస్ట్



ముధోల్:13మార్చ్(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ పట్టణంలోని దిల్ సుక్ నగర్ నిరుద్యోగ మిలియన్ మార్చ్ లో భాగంగా ధర్నాకు వెళ్లకుండా పోలీసులు రాత్రి 4 గంటలకు ముందస్తుగా జిల్లా జేఏసీ నిరుద్యోగ అధ్యక్షులు కొత్తూరు శంకర్ ను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కొత్తూరు శంకర్ మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల సాధన కోసం మిలియన్ మార్చ్ను నిరుద్యోగ యువకులు కలిసి పోరాడు తారన్నారు. ఈ పోరాటాన్ని ఆపివేయాలని చేస్తే ప్రభుత్వం కూలిపోయే రోజు వస్తుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని పక్క దారి మళ్లించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు యమపాశంలో మారయని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలన్నారు. లేనియెడల ధర్నాలు రాస్తారోకోలు చేసి మరో తెలంగాణ ఉద్యమ నియామక కోసం పెద్ద ఎత్తున పోరాడుతామన్నారు.

## రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణ పై విద్యార్థులకు అవగాహన



కామారెడ్డి ,మార్చ్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వంచ నందు రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ఉదయ్ మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)13/03/26

ఈరోజు అలంపూర్ పట్టణ కేంద్రంలోని అలంపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గారి ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలోని గాంధీ చౌక్ దగ్గర ఉన్న హజ్రత్ సయ్యద్ షా మీరాన్ మొహియుద్దీన్ అల్మారూఫ్ హాఫిజ్ అమీనుద్దీన్ షా ఖాద్రీ మషాఖీ (రహ్మతుల్లాహి అలైహి) దర్గాలో ఏర్పాటుచేసిన రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాలల సందర్శన

**- కొత్తగూడ మండల అభివృద్ధి అధికారి మున్వర్**






పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం మార్చి 13

తెలంగాణ పట్టిక ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కొత్తగూడెం మండల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాలలను సందర్శించారు. ఇందులో భాగంగా వసతి గృహంలో బాలికలకు అందిస్తున్న పౌష్టికాహారం త్రాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, వసతి సదుపాయాలను అన్నింటిని పరిశీలించారు. పరీక్షలు సమీపిస్తున్నందున బాలికలకు అన్ని వసతులు సమకూరే విధంగా, హాస్టల్ అధికారులకు సూచనలు జారీ చేశారు.

# దేశాభివృద్ధికి కీలకం 2027 జనాభా లెక్కలు

**- సమన్వయంతో జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: తహశీల్దార్ జగన్ మోహన్ రెడ్డి**

ఆత్మకూరు: మార్చి 13, (తెలంగాణ పత్రిక):



2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలు మరియు దేశ అభివృద్ధికి కీలకమని తహశీల్దార్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ జనాభా గణనకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. జనాభా గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించ బడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్) మరియు గృహాల గణన నిర్వహించబడుతుందని వివరించారు. తదుపరి దశలో ప్రజల వివరాలను నమోదు చేసే ప్రధాన జనాభా లెక్కల ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.మండలంలోని రెవెన్యూ గ్రామాలను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా సమర్థవంతంగా నిర్వహించాలి అనే అంశాల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో జనాభా లెక్కలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎం ఈ ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ సత్యమాంబ జాతర ఉగాది పండగ సందర్బంగా చిన్న తాండ్రపాడు గ్రామంలో సిపిల్-2 క్రికెట్ ను ప్రారంభించిన

**- CI టాటా బాబు శాంతినగర్...**

**- SI శ్రీనివాస రావు ఐజ.**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)13/03/26



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలంలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో ఉగాది పండగ సందర్భంగా నిర్వహించిన సిపిల్,2క్రికెట్ కు జ× టాటా బాబు శాంతినగర్ అయిజ ఎస్సై పీ శ్రీనివాసులు చిన్న తాండ్రపాడు గ్రామ సర్పంచ్ మహేశ్వరమ్మ సుధాకర్ గౌడ్ అయిజ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి,మహేష్ నాయుడు హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా CI మాట్లాడుతూ...

క్రీడలు మనిషి ఆరోగ్యంగా మరియు మానసికంగా ఎదగడానికి ఎంతోగానో ఉపయోగ పడతాయి అని అన్నారు. శారీరక దృఢత్వం (ఫిట్ నెస్) ఆటలు బాగా ఆడటం వలన శారీరకంగా శ్రమ కలుగుతుంది. కాబట్టి ఎముకలు, కండరాలలో పెరుగుదల,మంచి రక్త ప్రసరణ,మీ వయసుకు తగ్గ బరువు, అలాగే మెదడు, గుండె కూడా చక్కగా పనిచేస్తాయి అని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం వాటిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. అలాగే చిన్న తాండ్రపాడు గ్రామం నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి లో క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గాలి రెడ్డీ లక్ష్మన్న నాయుడు సాకలి కృష్ణ కూరగాయల పరిష బి,నాగన్న పాలాయి రంగన్న గిరిబాబు నాగరాజు కుక్కల రాముడు పరుశురాం రాజేంద్ర గౌడ్ గ్రామస్తులు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజాప్రతినిధులు గ్రామాలల్లో పర్యటించాలి





**- పల్లెలు, పట్టణాలు, మండలాలను అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కట్టుబడి ఉంది.... ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**- సమస్యలు ఎక్కడ ఉన్న వాటిని గుర్తించి పరిష్కారానికి అయ్యే ఖర్చు అంచనా వేసి నివేదిక ఇవ్వాలి**

**- పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి జిల్లా కలెక్టర్**

**- గ్యాస్ సిలిండర్ల కొరత ఉందనేది అవాస్తవం దళారుల మాట నమ్మి మోసపోవద్దు**

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 13:(తెలంగాణ పత్రిక):-

నూతన ప్రజా ప్రతినిధులు గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమల్లో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు టీఎన్ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అమలుపై సన్నాహక సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, జిల్లా ఉన్నత అధికారులు, నియోజకవర్గ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో పల్లెలను పట్టణాలను మండలాలను అభివృద్ధి పరంగా ఉన్నతంగా ఉంచాలనే సంకల్పంతో నూతనంగా శ్రీకారం చుట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మండలాల్లో మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి. వాటిని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. అంతేగాక మూడు నెలల పాటు ప్రజా ప్రతినిధుల ను, అధికారులను ప్రజలకు దగ్గర వెళ్ళి అభివృద్ధి, సంక్షేమ పథకాలలో భాగ స్వామ్యం చేసే ఈ కార్యక్రమం చాలా ఉన్నతమైంది అని అన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రజా సేవ చేసే అవకాశం ఉన్న కార్యక్రమం ఇది ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 99 రోజులపాటు చేపట్టాల్సిన ప్రజాహిత కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేందుకు అందరం కట్టుబడి ఉండాలన్నారు. సమస్యలు ఎక్కడ ఉన్నా వాటిని గుర్తించి పరిష్కారానికి అయ్యే ఖర్చును అంచనావేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాల్సి ఉందన్నారు. తద్వారా ప్రభుత్వ నిధులతో సమస్యలను సమూలంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీగా ప్రజాప్రతినిధులు ఉండాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దాం అన్నారు. రాజకీయాలు, పార్టీలు ఎన్నికల వరకే అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు విషయంలో అందరూ సమానమే మిర్యాలగూడ అభివృద్ధి విషయంలో ఏ పార్టీ వాళ్ళైనా.. ఎవరైనా సరే నేరుగా సంప్రదించవచ్చు. ఎవరు ఏమనుకున్నా ఎన్ని అనుకున్నా మిర్యాలగూడ అభివృద్ధి మనందరి లక్ష్యం కావాలన్నారు. ముఖ్యంగా వేసవికాలం వచ్చినందున ఎక్కడ కూడా తాగునీటి సమస్య ఏర్పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన కర్తవ్యం మనందరిపై ఉన్నది. నీటి ఎద్దడి ఏర్పడిన ప్రాంతాలను ముందస్తుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలి. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి. లో వోల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలి. మున్సిపాలిటీ కార్మికులు డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడంతో పాటు దోమల నివారణకు మెరుగైన పారిశుధ్యం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలి. కనీస సౌకర్యాలైన రోడ్లు, విద్యుత్, పారిశుధ్యం, డ్రైనేజ్ వంటి అంశాలకు ముందుగా ప్రాధాన్యతనిచ్చి ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకోవాలి. అంతేగాక కోతులు కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించేందుకు అవంతీపురం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఏబీసీ సెంటర్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలి అని తెలియజేసారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి విద్యా, వైద్యం అందించేందుకు అందరం సమిష్టి గా కృషి చేద్దాం."నేను..నా మిర్యాలగూడ "అనే నినాదం. అందరి అభిమతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. 99రోజుల పాటు జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలి అని అన్నారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలి అని సూచించారు. మిర్యాలగూడ అభివృద్ధికి, ప్రాంత ప్రజల సంక్షేమానికి సహకరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ సర్పంచ్‌లు, కౌన్సిలర్స్, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్స్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను వెలికితీసే టాలెంట్ టెస్టులు అవసరం

**– జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి లింగంపల్లి దయానంద్**

కొత్తగూడెం ఆర్ సి, మార్చి 13( తెలంగాణ పత్రిక:)

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి లింగంపల్లి దయానంద్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మణుగూరు ఎక్సలెంట్ పైలట్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎక్సలెంట్ స్కూల్ డైరెక్టర్ యూసుఫ్ హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతూనే వారి ప్రతిభకు పదును పెట్టే కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ బాధ్యులను అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి టాలెంట్ టెస్టులు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మదాసు అఖిల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పరీక్షల పై ఉన్న భయాన్ని తొలగించి, ఆహ్లాదభరితమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా చేయడమే ఈ టెస్టుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో వి. అన్వేష మొదటి బహుమతి సాధించగా, ఏ. అంశిక, ఎం.డి. రిదా తహసీన్



ద్వితీయ బహుమతి, వి.కార్తీక్ తృతీయ బహుమతి పొందారు.అలాగే ఏ. జస్వంత్, కె. సుచిత ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్, తేజ, హర్ష, ప్రేమ్, చరణ్, అజీస్, మనోజ్ కుమార్, జై చరణ్, నీరజ్, రోహిత్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం-డిసిపి శ్రీరామ్ రెడ్డి





**– డ్రగ్స్,సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల మీద అవగాహన కార్యక్రమం.**

గోదావరిఖని మార్చి 13(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా రామగుండం పోలీసు కమిషనర్ పరిధిలో, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్లు శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో కళాశాల యువతీ యువకుల కొరకు పిల్లల భద్రత, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నిరోధకం, రోడ్డు ప్రమాదాల నివారణలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు మరియు ఎన్ సీ సీ క్యాడెట్స్ మొత్తం వంద మంది పాల్గొన్నారు. డిసిపి శ్రీ రాంరెడ్డి , ట్రాఫిక్ సిఐ నరేష్ మొదలగు వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను అందులోని సానుకూలమైన ఉద్దేశ్యాలను వివరించారు. విద్యార్థులందరూ స్వతహాగా క్రమశిక్షణను అలవరుచుకొని సమాజంలో అశాంతి కి కారణమైన దురలవాట్లకు దూరంగా ఉండాలని, తద్వారా మంచి పౌరులుగా ఎదిగి నేర రహిత సమాజాన్ని నిర్మించుకోవడం లో విద్యార్థులు కీలకమైన పాత్రను పోషిస్తూ, సామాజిక బాధ్యతలు నిర్వర్తిస్తూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు అటు పిమ్మట వాలంటీర్లు పైన తెలిపిన అంశాల పై అవగాహనతో కూడుకున్న ప్రబోధాత్మకమైన పోస్టర్లను ప్రదర్శించారు. కార్యక్రమానంతరం సామాజిక అవగాహన సదస్సులో క్రియాశీలకంగా ఉండే వాలంటీర్లు – ఓం ప్రకాష్, సంతోష్, వైశాలి, సతీశ్, అభిషేక్, అవినాష్ మొదలగు వారికి ప్రశంసా పత్రాలను డిసిపి శ్రీ రాంరెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు.

# మొల్లమాంబ జయంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ

**– కుమ్మరి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

కొత్తగూడెం ఆర్ సి ,మార్చి 13 తెలంగాణ పత్రిక:

మొల్లమాంబ గారి జయంతిని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేసి మానవతా విలువలను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుమ్మరి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి మాట్లాడుతూ మొల్లమాంబ గారి ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవా కార్యక్రమాలను చేపట్టడం సంఘం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సమాజంలో బలహీన వర్గాలకు అండగా నిలిచే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భాదిష శంకర్ రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆమెదా రేణుక, అశ్వాపురం మండల అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, పాల్వంచ మండల





అధ్యక్షుడు గుడిమెట్ల సత్యనారాయణ, బొడ్డుపల్లి పల్లవి, సూర్యనారాయణ, గంగాధర కృష్ణ, మాడుగుల వెంకటేశ్వర రావు, బొడ్డుపల్లి రాము, కానుగుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాలి

**– బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 13,(తెలంగాణ పత్రిక)



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు కాపాడాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పట్టణ అధ్యక్షులు గాదె సత్యం అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండున్నర కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీ నుండి మొదలుకొని మున్సిపల్ కార్పొరేషన్ వరకు భూదోపిడిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు దోచుకుం టున్నారని ఆరోపించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల డీమార్ట్ సమీపంలోగల నాలుగు ఎకరాల కోట్లాది రూపాయల విలువగల ప్రభుత్వ అసైన్డ్ భూములు అన్యాక్రాంత మవుతున్నాయని భూకబ్జాదారులు కబ్జాలకు పాల్పడుతున్నారని వివిధ దినపత్రికల్లో వార్తా కథనాలు ప్రచురితమైనాయని పేర్కొన్నారు. అట్టి భూములను ఉన్నతాధికారులు, మంచిర్యాల శాసనసభ్యులు చొరవ తీసుకొని విచారణ చేపట్టాలని భూకబ్జాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఇట్టి భూములపై హైకోర్టులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు నెత్రుత్వంలో అప్పీల్ కు వెళ్తామని సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మొదటి సమావేశంలో అందరికీ అవకాశం ఇవ్వాలని తెలిపారు. కార్పొరేషన్‌లో దుబారా ఖర్చులు పెట్టకుండా జాగ్రత్త వహించాలన్నారు. వేసవికాలంలో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేషన్ లోని 60 డివిజన్లో ప్రజలకు ఉపయోగమైన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. సర్వేనెంబర్ 288,289,293లో గల భూములను ఎవరు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ పైన, మాజీ ఎమ్మెల్యే పై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో చేసిన పనులను, ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేసిన పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులను వెంటనే చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ అబ్దుల్ సత్తార్, నాయకులు అంకం నరేష్, పల్లె భూమేష్, అత్తి సరోజ, తోట తిరుపతి, ఎడ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఎంఈవో



ముధోల్: 13 మార్చ్ (తెలంగాణ పత్రిక )

మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని మండల విద్యాధికారి రమణారెడ్డి శుక్రవారం సందర్శించారు. శనివారం నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల కోసం తరగతి గదుల్లో విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్లను పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యార్థం కోసం తాగునీరు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరీక్ష కేంద్రం అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు ఉండడంతో ఎంఈవో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలియజేశారు. ఆయన వెంట రబీంద్ర పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ తోపాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

# బిఆర్ఎస్ కౌన్సిలర్లకు ఘన సన్మానం

**– ప్రజా సమస్యల పై పోరాడాలని పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ పిలుపు**



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం మార్చి 13,.

బోధన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ గారి స్వగృహంలో శుక్రవారం రోజు భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్ పార్టీ) స్థానిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలు గెలిచిన కౌన్సిలర్లను ముషీర్ బాబా, అశోక్ రెడ్డి, ముబిన్, లక్ష్మి,అజార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. బోధన్ పట్టణంలోని 38 వార్డుల సమస్యల పరిష్కారం కోసం కౌన్సిలర్లందరూ ఐక్యంగా పోరాడాలని కోరారు. ప్రజా సమస్యల పోరాటంలో పట్టణ కమిటీ ఎల్లప్పుడూ కౌన్సిలర్లకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గెలిచిన కౌన్సిలర్లకు పట్టణ కమిటీ తరపున ఆయన మరొక్కసారి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బెంజర్ గంగారాం, బీర్కూర్ బుజ్జి, జె. శంకర్ గౌడ్, నాగుల రవిశంకర్ గౌడ్, మసుల శ్రీనివాస్, అడ్లూరి నరేష్, శివ, కన్ను గౌడ్, సాగర్, షేర్ఫ్, రవి, జకీర్, హరీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగూడలో అర్ధరాత్రి వెలిసిన సిపిఐ( ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ బ్యానర్లు..

**– కొత్తగూడ మండల కేంద్రంలో ఉత్కంఠ భరితంగా మారిన రాజకీయ అలజడి**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం మార్చి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ఒక్కసారిగా రాజకీయ అలజడి మొదలైంది. సబ్‌స్టేషన్ ముందు నుండి బ్యాంక్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో రాత్రికి రాత్రే సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పేరుతో భారీ బ్యానర్లు, తోరణాలు వెలిశాయి. సబ్‌స్టేషన్ ముందు నుండి బ్యాంక్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో తెల్లవారేసరికి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పాకాల – కొత్తగూడ మండల కమిటీ పేరుతో భారీగా బ్యానర్లు వెలిశాయి. కేవలం బ్యానర్లు మాత్రమే కాకుండా! ఆ ప్రాంతంలో అమరవీరులైన కామ్రేడ్ గణేష్, కామ్రేడ్ యుగంధర్ స్తూపాల నిర్మాణం చేపట్టబోతున్నట్లు, అలాగే కామ్రేడ్ జానకి రామ్ రెడ్డి (మంగన్న) పేరుతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆ బ్యానర్లలో పేర్కొన్నారు. అమరవీరుల స్మరణార్థం గ్రంథాలయం, స్తూపాలు నిర్మించడం మంచిదే అయినా? సబ్‌స్టేషన్ ముందున్న విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడానికే ఈ మార్గాన్ని ఎంచుకున్నారా? అనే చర్చ మండల కేంద్రంలోని ప్రజల మధ్యన జోరుగా సాగుతోంది.

## ఆచార్య ఐ.ఐ.టి అకాడమీ తోనే ఎంసెట్ సాధ్యం మ్యాథ్స్ వినోభా రెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 13:(తెలంగాణ పత్రిక):-



ఎంతో కష్టపడి చదివి ఇంటర్మీడియట్ పరీక్షలను పూర్తిచేసుకొన్న విద్యార్థిని విద్యార్థులు ఎంసెట్, నీట్ పరీక్షలకు సిద్ధం కావాలని ఆచార్య ఐ.ఐ.టి అకాడమీ ని నిర్వహిస్తున్న మాథ్స్ వినోబా రెడ్డి అన్నారు. మేనేజ్మెంట్ సీట్ల కోసం లక్షల రూపాయలు చెల్లించి తల్లిదండ్రులు ఇబ్బంది పడవద్దని ఇప్పటి వరకు ఎంతోమంది విద్యార్థులను జీరో టు హీరోలను చేసిన నెంబర్ వన్ ఆచార్య ఐఐటి అకాడమీలో ఈ మార్చి 16 నుండి క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని ఇంటర్మీడియట్ అయిపోయిన విద్యార్థులు సద్వి నియోగం చేసుకొని మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని కోరారు. 9848418201 కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఐజ మున్సిపాలిటీలో శుభ్రత కార్యక్రమం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)13/03/26

99 రోజుల ప్రణాళికలో భాగంగా నేడు ఐజ మున్సిపాలిటీ పరిధిలో గౌరవ మున్సిపల్ చైర్మన్ సి.ఎం. సురేష్ ఆదేశానుసారం, గౌరవ 9వ వార్డు కౌన్సిలర్ ఎరుకల శివ మరియు బి ఆర్ ఎస్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపుగా పెరిగిన ముళ్లకంప చెట్లు మరియు పొదలను తొలగించి శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెజ్& నాన్ వెజ్ మార్కెట్ పక్కన ఉన్న ప్రదేశంలో పెరిగి ఉన్న ముళ్లకంప చెట్లు, పొదలను పూర్తిగా తొలగించి ప్రాంతాన్ని శుభ్రంగా మార్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి , పీజీకే రఘు మరియు ఇతర నాయకులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిసర ప్రాంతంలో పరిశుభ్రత పెంపొందడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించబడింది.

## అనాధాశ్రమంలో ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు.

- రాష్ట్ర జాగృతి గిరిజన వైస్ ప్రెసిడెంట్ ముఖ్య సంజీవ్ నాయక్



కోదాడ, మార్చి 13 (తెలంగాణ పత్రిక):

శనగల రాధాకృష్ణ దివ్యాంగుల అనాధాశ్రమంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర జాగృతి గిరిజన వైస్ ప్రెసిడెంట్ భూక్య సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో ఆశ్రమం నందు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమాజ సేవలో ముందుంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని. జన్మదిన వేడుకలను దివ్యాంగుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని బలహీన వర్గాల పట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షులు వీరగాని సాయి, బిసి మహిళా జిల్లా అధ్యక్షురాలు కవిత, బానోతు వాసు, శేఖర్ రెడ్డి, మోతే మండల యువజన అధ్యక్షులు ధరావత్ కృష్ణ,బూరుగడ్డ రఘు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు..

వీణవంక ప్రతినిధి, మార్చి13 ( తెలంగాణ పత్రిక ).



వీణవంక మండల కేంద్రంలో కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించారు. వీణవంక కుమ్మర సంఘం అధ్యక్షుడు మందారపు నరేశ్, సంఘ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ, మొల్లమాంబ జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు.మొల్లమాంబ తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు. కుల బాంధవులంతా సంఘటితంగా ఉండి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, మొండయ్య, సిలువేరు విజయ్,రమేష్, మహేష్, సుమన్, నవీన్, తిరుపతి, కుమార్, శ్రీను, లింగస్వామి, రాజయ్య, అశోక్, రాజు శాలివాహన సంఘ కులస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులై ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 13:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలంలోని ఆగామోత్కూరు గ్రామంలోని గౌతమి పాఠశాలలో శుక్రవారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులై సుపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గౌతం స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ మా పాఠశాలలో అన్ని సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరుపుకుంటాం అని చెప్పడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాటలను బోధించారు. విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కరస్పాండెంట్ శిరీష, చైర్మన్ రమేష్ రెడ్డి, పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అనిత, స్వప్న ,రష్మిక ,ప్రమీల, సనా మేడం పాల్గొనడం జరిగింది.

# సిరిసిల్ల అశోక్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ





- పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి, పోషకాహారం అందించాలి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 13, తెలంగాణ పత్రిక

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, మొత్తం ఎందరు పిల్లలు ఉన్నారు? రోజూ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. పలువురు పిల్లల తల్లులతో మాట్లాడి.. గుడ్డు, పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు కొలిచిన వివరాలు, ఆన్లైన్ అలాగే రిజిస్టర్ నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. కేంద్రంలో నిలువ ఉన్న గుడ్లు, బాలా అమృతం తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచే యంత్రాల పనితీరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రోజూ వచ్చేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 13



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో మహిళా విజేతలను గౌరవిస్తూ పురస్కారాల ప్రధానోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించ బడింది. ఈ వేడుకలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ రాజ గౌడ్,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో విశేష కృషి చేసిన మహిళలకు, ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు స్వయం శక్తితో ఎదిగి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలి. మహిళల శక్తి సామర్థ్యాలు అనంతం. వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు.ఈ ఏడాది మహిళా దినోత్సవ థీమ్ ఇవ్వడం ద్వారా పొందడంకు అనుగుణంగా మహిళలకు మనం ఎంత సాయం అందిస్తే సమాజం అంత అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పార్లమెంట్ వరకు వెళు న్నారు. మహిళల్లో ఉన్న అంతర్గత శక్తిని చూసి కొందరు భయపడుతున్నారు. మహిళలు ధైర్యంగా ఉండి,తోటి మహిళలకు అండగా నిలవాలి.ఆలోచనల్లో ఆధునికత ఉండాలి కానీ అది కేవలం చదువు వల్లే రాదు,మనసు మార్చుకోవడం వల్ల వస్తుందని సందేశాన్ని ఇచ్చారు.పురస్కర గ్రహీతలు ఆర్థిక రంగం నాంపల్లి స్రవంతి నగల తయారీ కేంద్రం ద్వారా 10 మంది మహిళలకు ఉపాధి,అఫ్రోజ్ జ్యూట్ బ్యాగుల తయారీ కేంద్రం స్థాపించి పలువురు మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నారు.సాంస్కృతిక రంగం ఎ.అనిత ప్రముఖ రచయిత్రిగా తెలుగు సాహిత్యానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా, సామాజిక సేవా రంగం కోట అనిత సంచార జాతుల అభివృద్ధి,వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు చేసిన కృషి.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, బి.సి. వెల్ఫేర్ అధికారి సునీత, మెప్మా ఏవో శ్రీనివాస్,ఇతర అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సభ అనంతరం ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

# ఎల్లారెడ్డిపేటలో ప్రత్యేక వైద్య శిబిరం: 99 రోజుల పాటు ప్రజలకు నిపుణుల సేవలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 13, తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరాన్ని నిర్వహించారు. మార్చి 6 నుండి జూన్ 12 వరకు మొత్తం 99 రోజుల పాటు ఈ ప్రత్యేక వైద్య సేవలు జిల్లావ్యాప్తంగా కొనసాగుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు.ఈ శిబిరంలో స్త్రీల వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, ఎముకల, నేత్ర, దంత వైద్య నిపుణులు మరియు జనరల్ ఫిజీషియన్లు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రోగులకు పరీక్షలు చేసిన వెంటనే అవసరమైన మందులను పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

**ఎండల దృష్ట్యా ప్రత్యేక జాగ్రత్తలు**

ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వేడిగాలులు ఎక్కువగా ఉంటాయని, ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని కోరారు. ఒకవేళ బయటకు వస్తే తప్పనిసరిగా తలకు టోపీ ధరించాలని, నీళ్ల బాటిల్ వెంట ఉంచుకోవాలని సూచించారు.శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు నీరు, మజ్జిగ, కొబ్బరి బొండం, నిమ్మరసం వంటివి ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అన్ని శిబిరాల్లో అవగాహనతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ సారియా అంజు, ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ వంశీ గౌడ్, నవీన మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు

- 34 కేంద్రాల్లో ఏర్పాట్లు
- పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి
- హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 13, తెలంగాణ పత్రిక

ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

**34 కేంద్రాల్లో పరీక్షలు..**

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్(బాయ్స్) గంభీరావుపేట్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్(బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.



**144 సెక్షన్ అమలు..**

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు.

**పర్యవేక్షణకు బృందాలు..**

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెం డెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు.

**ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయనికంటే ముందే చేరుకోవాలి

# కార్మికులకు రక్త పరీక్ష పేరిట చర్యలను మానుకోవాలి

- లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డును ప్రభుత్వ ఆధీనంలోనే నడిచే విధంగా చర్యలు తీసుకోవాలి
- ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను రద్దు చేయాలి
- జిల్లా భవన నిర్మాణ యూనియన్, సీఐటీయూ డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 13, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు భవన నిర్మాణ యూనియన్, ఆధ్వర్యంలో,ధర్నా చేపట్టడం జరిగింది.తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ. 10 లక్షలు, సహజ మరణానికి 2,లక్షలకు పెంచుతూ శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12, జూలై తేదీ, 22/7/2025, విడుదల చేసింది. జీవో విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు, ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు, ట్రయిల్,బ్లేజర్ అనే బ్రోకర్ సంస్థ ద్వారా 346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్రం చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం అనేది సిఐటియు దుర్మార్గ చర్యగ భావిస్తుంది. కార్మికులకు అవసరం లేని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులు పేరున బోర్డు నిధులను దుబారా చేస్తున్నారు. తక్షణమే సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. కావున ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి. అక్రమంగా బీమా కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లు బోర్డులో జమ చేయాలి. పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి. రెన్యూవల్ కానీ 13 లక్షల మంది కార్మికులకు బోర్డు కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని, అలాగే కార్మికులను రక్త పరీక్షల పేరిట భయభ్రాంతులకు గురి చేసే దోపిడిని అరికట్టాలి. లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు కార్మిక శాఖ అధికారులను, మరియు,ప్రభుత్వాన్ని



కోరుతున్నాం.

**డిమాండ్స్**

1, జీవో నెంబర్ 12 సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి. 2, సహజ మరణానికి నష్టపరిహారం 2 లక్షల నుండి 5 లక్షల పెంచాలి. 3, అక్రమంగా వెల్ఫేర్ బోర్డు నిధులు 346 కోట్లు ప్రైవేటు భీమా కంపెనీలకు ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. 4, వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్,వెంటనే నిధులు విడుదల చేయాలి. 5, 60 సంవత్సరాలు పైబడిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్షిప్లు, గృహవసతి, అడ్డాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. 6, వెల్పర్ బోర్డు అడ్వైజర్ కమిటీ వెంటనే నియమించాలి. 7, 2009 నుండి రెన్యువల్ కానీ 12 లక్షలు పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు భవన నిర్మాణం యూనియన్ కార్యదర్శి ఎగమటి ఎల్లారెడ్డి, అధ్యక్షులు గీస బిక్షపతి, ఉపాధ్యక్షులు గురిజాల శ్రీధర్, కోల శ్రీనివాస్, కోశాధికారి, సావన్ పెల్లి ప్రభాకర్, సంఘం దేవయ్య, మరియు బంక లలిత, బాలవ్వ ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





నడిగూడెం, మార్చి13 (తెలంగాణ పత్రిక):

మండలంలోని రామాపురం హరిజన ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ అధికారుల పాత్రను పోషిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయులుగా, అధికారులుగా విద్యార్థులు బాధ్యతలు చేపట్టి తమదైన శైలిలో కార్యక్రమాన్ని నిర్వహించడం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుత్కూరి వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.గోపయ్య మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను సమాజం పట్ల బాధ్యతను పెంపొందించడానికి ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. స్వపరిపాలన అంటే విద్యార్థి స్థాయిలోనే పెద్ద ప్రజాస్వామ్య భావనకు నాంది పలికే కార్యక్రమం అని వారు తెలియజేశారు. పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణ పట్ల అవగాహన కలిపిస్తూ, పెద్దలపట్ల గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్ పిపిఎస్, ఎమ్ పిపిఎస్ హెచ్ డబ్ల్యూ పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ వి. సత్యనారాయణ ను ప్రధానోపాధ్యాయులు ముదిగొండ శ్రీనివాస్, కె.గోపయ్య, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు,రాజశేఖర్, సాయిరాజ్, కొండలు శాలువ తో సన్మానించారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

- ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి

దుగ్గొండి మార్చి 13 తెలంగాణ పత్రిక



నేటి నుండి పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా , సెక్షన్ 163 దీఎూ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 13 వరకు ప్రతిరోజు ఉదయం 09:30 నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్ ఐ అన్నారు. 1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. 2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం. 3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 14 నుండి ఏప్రిల్ 13 /2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని ఎస్ ఐ అన్నారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఎస్ ఐ హెచ్చరించారు.

## కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న నమో ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన వెంకట్ చారి

- తూప్రాన్ డివిజన్ విశ్వకర్మ అధ్యక్షులు వెంకట్ చారికి ఘన సన్మానం
- వృత్తి నైపుణ్య కేంద్రాలను పెంచాలి





వెల్దుర్తి మండల ప్రతినిధి, మార్చ్ 13 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ విశ్వకర్మ అధ్యక్షులు వెంకట్ చారిని స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డి పేట్ స్థానికులు తూప్రాన్ డివిజన్ విశ్వకర్మ అధ్యక్షులు వెంకట్ చారి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా విశ్వకర్మల కు సమాజంలో సముచిత స్థానం కల్పించాలనే సదుద్దేశంతో విశ్వకర్మ పంచకులాలకు దేశ వ్యాప్తంగా రాష్ట్రాలలో జిల్లాలు డివిజన్ కేంద్రాల్లో విశ్వకర్మ పంచకులాలకు వృత్తి నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకుని కేంద్ర ప్రభుత్వం ద్వారా తమ వృత్తి సంబంధిత సామాగ్రి ఉచితంగా పొందిన సందర్భంగా వెంకట్ చారిని స్థానిక యువజన నాయకులు మాలజంగం స్వామి చెట్లపల్లి నర్సింహులు ఘనంగా సన్మానించారు.వృత్తి నైపుణ్యతతో వెంకట్ చారి భవిష్యత్తులో మరింత ప్రతిభ చూపి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాల ని వారు ఆకాంక్షించారు.

## 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం ఎంఈఓ గంగారం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చ్ 13.



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నామని గంభీరావుపేట ఎంఈఓ ఎస్ గంగారం తెలిపారు గంభీరావుపేట మండల కేంద్రం పాఠశాల లోని బాయ్స్145 గర్ల్స్ 257 మొత్తం 402 జెడ్పిహెచ్ఎస్ లింగన్నపేటలో బాయ్స్ 94 గర్ల్స్ 79 మొత్తం 173 మండలంలో మొత్తంగా 575 విద్యార్థులు పరీక్షలకు హాజరై పరీక్షలు రాస్తున్నట్లు పేర్కొన్నారు సీఎస్ 3 డిఓ 3+1 ఇన్విజిలేటర్స్ 58 విధులు నిర్వహిస్తారు విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడికి గురి కావద్దని పరీక్షలు రాసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని పరీక్షా కేంద్రాలకు రావాలని సూచించారు శుక్రవారం పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేసామని పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ గంగారం వెల్లడించారు.

# బడ్జెట్‌లో రూ.50 వేల కోట్లు కేటాయించాలి

- బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధంగా అమలు చేయాలి
- కేంద్రం చేపట్టే జనగణనలో కులగణన చేపట్టాలి
- రాజీవ్ యువ వికాసం, రైతుభరోసా, విద్యార్థుల ఫీజులు, స్కాలర్‌షిప్ బకాయిలతో పాటు బీసీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 13, తెలంగాణ పత్రిక



ఈ నెల 16 నుండి రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో బీసీలకు ఇచ్చిన హామీ మేరకు, బీసీ జనాభా దామాషాన బడ్జెట్లో కనీసం రూ.50 వేల కోట్ల నిధులు కేటాయించాలని, చేసిన వాగ్దానం మేరకు చట్టబద్ధంగా బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని, ప్రతి ఏడు బీసీ సంక్షేమానికి రూ.20,000 కోట్ల నిధుల చొప్పున 5 ఏండ్లకు రూ.లక్ష కోట్ల నిధులు కేటాయిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వార అధికారం లోకి రావడం జరిగిందని పొలాస నరేందర్ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ అన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టుచున్న జనగణన కార్యక్రమంలో భాగంగా బీసీ కులగణన కార్యక్రమము కూడ చేపట్టాలని, గత ఏడాది నుండి కేంద్రంలో పెండింగ్లో నున్న బీసీ రిజర్వేషన్ కు సంబంధించిన బిల్ నెంబర్ 3, బిల్ నెంబర్ 4 పెండింగ్లో ఉన్నందున వీటి గురించి అసెంబ్లీలో చర్చించాలని నరేందర్ అన్నారు.అలాగే బీసీలపై రోజురోజుకు జరుగుచున్న దాడులు, హత్యలు, హత్యాచారాల నేపథ్యంలో అసెంబ్లీలో ఏకగ్రీవంగా బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని నరేందర్ డిమాండ్ చేశారు.మూలకు పడిన "రాజీవ్ యువ వికాసం" పథకానికి నిధులు కేటాయించి ముందుకు నడిపించాలని, నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందిస్తామని గత ఏడాది మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని నరేందర్ అన్నారు.అలాగే రైతులకు పెట్టుబడి సాయం క్రింద ఏర్పాటు చేసిన "రైతు భరోసా" డబ్బుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుచున్నందున రైతుల్లో ఎక్కువ శాతం వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద రైతులు ఉన్నందున వారి ఇబ్బందులను అర్థం చేసుకొని తక్షణమే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమచేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాలను సైతం వెంటనే చెల్లించాలని, అలాగే బీసీ సంక్షేమం కై ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్ కు తగిన నిధులను ఈ బడ్జెట్లో కేటాయించాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ పాలకవర్గం



భిక్కనూరు మార్చి 13 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ క్రమంలో మధ్యాహ్నభోజనం మెనుప్రకారం నిర్వహిస్తున్నారా అని నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు,అనంతరం భోజన సమయంలో స్వయంగా దగ్గరుండి పిల్లలకు వడ్డించారు, అనంతరం భోజనాన్ని విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు, భోజనం రుచిగా ఉందని తెలిపారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రాజగంగా రెడ్డి, ఉపాధ్యాయుల ను మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు కూడెల్లి వెంకటేశంను అభినందించారు, ఈ క్రమంలో వంటశాలను, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు, ఈ క్రమంలో ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు సిద్ధమ్మ, సుజాత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

- పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి



వెల్దుర్తి మండల ప్రతినిధి, మార్చ్ 13 (తెలంగాణ పత్రిక):

నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల కోసం వెల్దుర్తి మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యా అధికారి బుచ్చ నాయక్ చీఫ్ సూపర్డెంట్లు సాంబయ్య, రామ గౌడ్, లు తెలిపారు. మండలం లోని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 249, కుక్కునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 156 మొత్తం 405 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగినంత మంది సిబ్బందిని నియమించామని, పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని ఆయన పేర్కొన్నారు.

## వ్యవసాయం వైపు ముగ్గు చూపాలి పురుగుమందుల వినియోగం తగ్గించాలి

- భూమి ఆరోగ్యం కాపాడాలి
- వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి



నర్సంపేట మార్చి 13 తెలంగాణ పత్రిక

ఎనుగల్తండా గ్రామపంచాయతీ పరిధిలో లైన్ తాండలో ఆత్మ సౌజన్యం థో గుర్తింపు పూర్వ అభ్యాస శిక్షణ కార్యక్రమం సర్పంచ్ మౌనిక అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ ప్రోగ్రాం లో వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సంపేట దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గోని రైతులు సహజ వ్యవసాయం వైపు మొగ్గుచిపలని భూమి ఆరోగ్యం కాపాడాలని పురుగు మందుల వినియోగము తగ్గించలని రతులను కొరారు . అగ్రికల్చర్ సైంటిస్ట్ రాజ్ కుమార్ మాట్లాడుతున్నారు వా వారి పంటలో ముఖ్య సన్న రకాలు వాటి యొక్క పంటకాలం దిగుబడి, ఎరువుల యాజమాన్యం తేగులు నివారణ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి నునే గింజ పంటల సాగు పంటల మర్పిడిలో చేపటాలని తెలియజేసారు. పత్తి పంటలో అధిక సాంద్రత కలిగిన మొక్కలు నాటడం వల్ల లాభాలను వివరించారు. పత్తి. 90.15 సెంటీ మీటర్ లో నాటుకోవాలి. ఎకరకు 27000 మొక్కులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌనిక, బిటిఎం త్రివేణి ఉపసర్పంచ్ రాజన్ వ్యవసాయ విస్తరణ అధికారి అబిద్ హుస్సేన్ రైతులూ పాల్గొన్నారు.

## వలస గుత్తి కోయ గ్రామాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది





- సోలార్ వీధి దీపాలు,ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 13

కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల వలస గుత్తి కోయ గ్రామాలైన నీలాద్రిపేటగండి,అశ్వాపురం పాడు గ్రామాలలో ప్రజలకు శుక్రవారం నీలాద్రిపేట గండి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు సోలార్ వీధి దీపాలను కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఉచిత మెగా వైద్య శిబిరానికి సుమారుగా 70 కుటుంబాల నుండి 300 మంది ఆదీవాసీ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వలస గుత్తి కోయ గ్రామాలకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.వలస ఆదివాసి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని తెలియజేశారు. విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను వారికి కల్పించేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వారికి కూడా మెరుగైన జీవితాన్ని అందించడానికి ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులందరూ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలన్నింటిని కూడా వారికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామాల్లోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చీరలు,నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.యువతకు టీ-షర్ట్స్ తో పాటు వాలీబాల్ కిట్లను అందజేశారు.స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్ తో పాటు సోలార్ స్టడీ ల్యాంప్స్ ను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామాలలో ప్రజలకు సేవాలందించిన వైద్య బృందానికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తమ గ్రామంలో సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసినందులకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి, పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు సురేష్, పి.వి.ఎన్ రావు,సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాల్లో గృహా వసరాలకు ఎల్.పి.జి సిలిండర్ల ఎలాంటి కొరత లేదు

- జిల్లాలో 3,84373 కనెక్షన్లు కలవు 16 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా
- వంట గ్యాస్ సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు నెంబర్.9391942254
- హోటల్స్, రెస్టారెంట్లలో అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు నిర్వహించి 44 సిలిండర్లను సీజ్ చేసాం.
- సోషల్ మీడియాలో గ్యాస్ లేదని వదంతులు సృష్టిస్తే కేసులు చేస్తాం
- ప్రజలు అవసరానికి మించి అడ్వాన్సు గా బుకింగ్ చేసుకోవద్దు
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 మార్చి



మెదక్ జిల్లాల్లో గృహావసరాలకు ఎల్.పి.జి సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కలెక్టరేట్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీడీవి శ్రీనివాస రావు, జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3,84373 కనెక్షన్లు కలవని 16గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా చేయడం జరుగు తుందన్నారు హోటల్స్, రెస్టారెంట్లలో అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు నిర్వహించి 44 సిలిండర్లను సీజ్ చేసాం. అని వెల్లడించారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెంది అవసరానికి మించి అడ్వాన్సుగా బుకింగ్ చేసుకోవద్దనీ జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా సాధారణం గా మరియు నిరంతరాయంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్లో, హాస్టల్లో, ఓల్డ్ ఏజ్ హోమ్‌లో, పాఠశాలల్లో, అత్యవసర సేవలలో గ్యాస్ కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేశామ న్నారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సమస్యలు ఉంటే 9391942254 నెంబర్ ను సంప్రదించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి, గ్రామీణ 45రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడైనా గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగే పరిస్థితులు లేదా అక్రమాలు జరుగుతు న్నట్లు గుర్తించిన పక్షంలో, సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. వినియోగదారుల హక్కులను పరిరక్షించడం మరియు పారదర్శకంగా సేవలు అందించడం ప్రతి గ్యాస్ ఏజెన్సీ యొక్క బాధ్యతగా గుర్తు చేశారు ప్రజలు గ్యాస్ కొరతపై వస్తున్న అపోహలను నమ్మకూడదని, జిల్లాలో గ్యాస్ నిల్వలు మరియు సరఫరా పూర్తిగా సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు, ఆలస్యం లేదా ఇబ్బందులు ఎదురైన సందర్భంలో సంబంధిత అధికారులకు లేదా గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరచవచ్చని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో గ్యాస్ కొరత ఉందని వదంతులు పుట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు కూడా గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తం గా ఉండి ఎలాంటి లింక్ లు వచ్చిన ఓపెన్ చేయకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ సైబర్ క్రైమ్ కు గురి కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబురావు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143